SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

రిచ్ బిస్కెట్లు, కేకులు
తితిబిస్కెట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా-4.

ఆంధ్రపత్రిక

302251
Regd. NO H. 506. FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 308

నంది నంది పేటమాయిం. ఫోన్. 245. టెలిగ్రామ్ 2716.
అందమునకు, ఆనందమునకు, గ్యారంటీకి.
అసలు బంగారు రేకు కవరింగ్ చేయబడిన "నంది" ఆభరణములు
నంది గోలు కవరింగ్ వర్క్స్

విజయవాడ, శనివారం 13-2-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

మద్రాస్ మెయిల్ పై పది వేల మంది దాడి

నాలుగు పెట్టెలు పూర్తిగా దగ్ధం: రెండుసార్లు పోలీసుల కాల్పులు

తిరువత్తియూరు దగ్గర సంఘటన: మద్రాస్ నుంచి బయలుదేరవలసిన మెయిల్, ఎక్స్‌ప్రెస్ జళ్ళు రద్దు

మద్రాసు, ఫిబ్రవరి 12:

హిందీ వ్యతిరేక ప్రదర్శకి గుంపులు యిక్కడికి వస్తున్న కిలకిత్తా మెయిలును అనేక గంటలు తిరువత్తియూరు వద్ద ఆపివేసి, నాలుగు పెట్టెలు తగులబెట్టారు. మద్రాసుకు 8 మైళ్ళదూరంగా వున్న యీ స్టేషనులో గుంపులపై రెండు సార్లు పోలీసులు కాల్పులు జరిపారు.

రెండవసారి తిరువత్తియూరు స్టేషన్‌ను తగులపెట్టడానికి గుంపులు ప్రయత్నించగా పోలీసులు కాల్పులు జరిపారు

ఈ రెండు కాల్పుల సందర్భంలో మొత్తం 9 మంది గాయపడ్డారు.

వేటి రాత్రి మద్రాసు సెంట్రల్ స్టేషన్ నించి, ఎగ్మూర్ స్టేషన్ నుంచి బయలు దేరవల్సిన రైళ్ళన్నీ రద్దు చేశారు. మద్రాసుకు వచ్చే రైళ్ళన్నీ ఎంత ఆలస్యంగా వచ్చేదీ తెలియదని ప్రకటించారు.

ప్రదర్శకులు నిలువుచేసి నాలుగు పెట్టెలకు నిప్పు పెట్టిన హౌరా మెయిలును ఆ తర్వాత సెంట్రల్ స్టేషనుకు తీసుకు వచ్చారు.

10 లక్షల రూపాయలు విలువైన నందలకొలది లోపాల సంచులు, గల బ్రేక్ వ్యాన్‌ను గుంపులు ఎదుర్కొన్నారు కాని పోలీసులు రక్షించ గలిగారు.

మొత్తం 10 వేల మంది దాకా ఉన్న హిందీ వ్యతిరేక ప్రదర్శకులు రైలును ఆపి, పెట్టెల నిండా, హిందీ వ్యతిరేక నివాదాలు వ్రాశారు. చాలా సేపు పరిస్థితి తీవ్రంగా ఉంది. రైలు కదలలేక పోయింది. ప్రయాణీకులు రైలు పెట్టెల నించి దిగిపోయారు

మొత్తం 3 మొదటి తరగతి పెట్టెలు పూర్తిగా తగల బెట్టారు. ఒకటి మాత్రం పూర్తిగా కాలిపోలేదు. బ్రేక్ వ్యాన్‌కు నిప్పు పెట్టడానికి విఫల ప్రయత్నం చేశారు. గుంపులు రాళ్ళు రువ్వి ఫలితంగా ముగ్గురు కానిస్టేబుల్స్ గాయపడ్డారు. మొదట పోలీసులు లాఠీఛార్జి చేశారు కాని లాభం లేకపోగా పోలీసులు తుపాకులు పేల్చారు. ఇద్దరు గాయపడగా ప్రదర్శకులు వారిని మోసుకొని పోయారు. సాయంకాలం పోలీసు గస్తీ ముమ్మరంగా ఉన్నది. పరిస్థితులు అదుపులోకి వచ్చాయనే అనుకుంటున్నారు.

రెండోసారి తిరువత్తియూర్ స్టేషన్ తగులబెట్టడానికి గుంపులు ప్రయత్నం చేయగా పోలీసులు జరిపిన కాల్పులలో 7 మంది గాయపడారు.

—:o:—

బెంగుళూరు, ఫిబ్రవరి 12 : ఫ్రెంచి ప్రధాని జార్జి పాంపిడో నేడు సాయంత్రం ప్రత్యేక విమానంలో ఆగ్రానుండి ఇక్కడికి వచ్చారు.

సాయంత్రం ప్రకటన జరగగలదని భావించబడుతున్నది. అయితే శాంతి భద్రతలు కాపాడగలమని అధికారులు విశ్వసిస్తున్నారు.

ఉదయం 11 గంటలకు మైలాపూర్ జ్ కార్నర్‌లో బస్‌పై రాళ్ళు రువ్వి ఒక గుంపు పై పోలీసులు లాఠీచార్జి జరిపారు. నాలుగు వందల మంది గుంపు ఆళ్వార్ పేటవైపు వెడుతూ దారిలో ఒక పాఠశాలకు పిపా పీనుకు నిప్పు పెట్టారు. పోలీసులు వెంటనే అక్కడకువచ్చిగుంపును చెదరగొట్టారు.

మైలాపూర్‌లో ముఖ్యమంత్రి నివాసానికి బందోబస్తు కటుదిట్టంగా ఏర్పాటుచేశారు.

ముఖ్య మంత్రి కారుపై బాంబు వేస్తామని బెదరిస్తూ పోలీసులకు ఎవరో టెలిఫోన్ లో చెప్పినట్టు తెలిసింది. విద్యార్థి హిందీ వ్యతిరేక ఆందోళన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. రామస్‌ను మరి ఒకనిని పోలీసులు నిర్బంధించారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు అంతరాయం

నేటి ఉదయం మద్రాస్ సెంట్రల్ స్టేషన్‌కు చేరవలసివున్న మంగళూరు, కొచ్చిన్, నీలగిరి ఎక్స్‌ప్రెస్‌లు ఆలస్యంగా రాగలవని తెలుస్తున్నది.

కోయంబతూర్‌కు సమీపంలోని సులూర్ రైల్వేస్టేషన్‌కు ఒక గుంపు నిప్పు నిప్పు పెట్టిన ఫలితంగా ఈ రైళ్ళు నిలిచి పోయాయి.

కలకత్తా, బొంబాయినుంచి వచ్చే రైళ్ళు కూడా చాలా గంటలు ఆలస్యంగా వస్తాయి. మద్రాస్ సెంట్రల్‌నుంచి రైళ్ళు కాలంలో వెడుతున్నాయి.

నగరంలోని రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలన్నీ నేడు సాయంత్రం నాలుగు గంటలకే మూసివేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎ. వర్గీస్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఆ సమయానికి మూసివేయవలసిందిగా శ్రీ వర్గీస్ సలహా ఇచ్చారు.

మాంగాళం, సైదాపేటల మధ్యగల రైల్వే లెవెల్ క్రాసింగ్‌లను, స్టేషన్లను హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నేడు ధ్వంసం చేశారు. కొన్ని చోట్ల [illegible] పబ్లిక్ టెలిఫోన్‌బూత్‌లు [illegible].

ఎగ్మూరు రైలుస్టేషన్‌వద్ద హిందీ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. ఎంకి రోక్ బళ్ళపైన నివాదాలు వ్రాసున్న దృశ్యం

హిందీ వ్యతిరేకోద్యమం వాయిదా

తమిళనాడు విద్యార్థిమండలి తీర్మానం

అరెస్టు చేసినవారిని బేషరుతుగా విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 12:

ప్రస్తుతం జరుగుతున్న హిందీ వ్యతిరేక ఆందోళనను వాయిదా వెయ్యడానికి తమిళనాడు హిందీ వ్యతిరేక విద్యార్థి మండలి నేటి ఉదయం తీర్మానించినట్లు తెలుస్తోంది.

"విజయవంతంగా నేడు హర్తాళ్ ముగిసిన తర్వాత అదివరకు ప్రకటించిన కార్యక్రమాలన్నీ నిలిపివేయాలి" అనే తీర్మానం నేటి ఉదయం తమిళనాడు హిందీ వ్యతిరేక విద్యార్థి బృందం యొక్క కార్యనిర్వహణ సంఘం వారు చేశారని తెలుస్తోంది.

ఆందోళన ను ఆపివేస్తడిగా రాష్ట్రంలోని విద్యార్థులకు ఈ మండలి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా హిందీ వ్యతిరేకోద్యమం ఈ తమిళనాడు విద్యార్థి మండలిచే ప్రారంభించింది.

విద్యార్థుల యీ నిర్ణయాన్ని యిటీవల వస్తున్న పరిణామాల దృష్ట్యా తీసుకున్నట్టు తెలుస్తోంది.

నాయకులు, ప్రముఖ నాయకులు చేసిన విన్నపాలు, హామీలు దృష్ట్యా మాత్రమే గాక కేంద్ర మంత్రులు శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, అలగేశన్‌లు అనుకోకుండా చేయబడిన ప్రకటన కరంగా రాజీనామా యివ్వడం వల్ల ఉత్పన్నమయిన ఆశాజనక పరిస్థితుల వల్ల కూడా విద్యార్థి మండలి యీ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది.

ఈ మండలి యొక్క సర్వసభ్య సమావేశం త్వరలోనే ఎక్కడ ఎప్పుడు జరిగేదీ కూడా ప్రకటిస్తారని వార్తలు వస్తున్నాయి.

అంతేగాకుండా ఉద్యమ సందర్భంలో అరెస్టయిన వారందరినీ బేషరతుగా వెంటనే విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం కూడా ఈ మండలి చేసింది

అధికారభాషగా ఇంగ్లీషును శాసనబద్ధంగా తొలగించడంపై జరుగుతున్న ఆందోళన ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితి గురించి చర్చించడానికి రాష్ట్ర శాసనసభను సత్వరమే సమావేశపరచాలని మద్రాసు శాసనమండలి సభ్యుడు డాక్టర్ ఎ. చిదంబరనాథన్ నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత పరిస్థితిపై శాసనసభ తన ఏకగ్రీవాభిప్రాయాన్ని వెలిబుచ్చాలని ఆయన కోరారు.

—:o:—

చిత్తూరుజిల్లాలో ప్రదర్శనలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : మద్రాసు రాష్ట్రాన్ని అనుకొని ఉన్న చిత్తూరు జిల్లాలోని ప్రధానమైన పట్టణాలన్నిటిలో విద్యార్థుల సమ్మెలు జరిపి, హిందీకివ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు.

కుప్పంలో నాలుగు వందల మంది విద్యార్థులు ఊరేగింపు జరిపి స్థానిక తాలూకా ఆఫీసువద్ద హిందీ దిష్టిబొమ్మను దహనం చేశారు. నగరంలో విద్యార్థులు ఊరేగింపు జరిపి హిందీ పుస్తకాలను తగులబెట్టారు.

పుత్తూరులో హిందీ వ్యతిరేక ప్రదర్శనలో స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

మదనపల్లిలో రెండువేల మంది విద్యార్థులు ఊరేగింపులు జరుపుతూ పోలీసుల పైరాళ్లు రువ్వారు. పోలీసులు లాఠీచార్జీ చేశారు. మదనపల్లి పోస్టు ఆఫీసు, బస్సు డిపో, టెలిఫోను ఎక్సేంజి, సబ్ కలెక్టరు ఆఫీసు, మేజిస్ట్రేట్ కార్యాలయం భవనాలలో ప్రదర్శకులు కిటికీలు అద్దాలను పగులగొట్టి సామానులను ధ్వంసంచేశారు.

కర్నూలు విద్యార్థులు వీధి దీపాలను పగులగొట్టి, కొన్ని వస్త్రాలు హిందీ బోర్డులను పీకి పారవేశారు.

—:o:—

బాపట్లలో హిందీ వ్యతిరేకత

బాపట్ల, ఫిబ్రవరి 12 : స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు సుమారు 600 మంది స్థానిక ఆర్ట్సు కళాశాల విద్యార్థులు ఒక 200 మంది నేడు హిందీ వ్యతిరేకోద్యమంగా నమ్మించేసి, కాసులకు పోజరు కాకుండా [illegible] హిందీ వ్యతిరేక [illegible] 150 [illegible] పాల్గొన్నారు. [illegible]

ఆకర్సే పరువునష్టం దావా :

కిరంజియాపై మూడు లక్షలకు నష్టి

బొంబాయి, ఫిబ్రవరి 12 : బొంబాయికి చెందిన సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త శ్రీ కె. ఎం. డి. ఠాకర్సే శ్రీ ఆర్. కె. కరంజియా, బ్లిట్జ్ ప్రచురణసంస్థ, శ్రీ ఆర్. మెహతాపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో నష్టపరిహారంగా ఆరుశాతం వడ్డీతో సహా మూడు లక్షల రూపాయల మొత్తానికి బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. ఎం. తార్కుండే నేడు డిక్రీ ఇచ్చారు.

1960 సెప్టెంబరు 20వ తేదీనాటి బ్లిట్జ్ సంచికలో ప్రచురితమైన వ్యాసాన్ని పునస్కరించుకొని శ్రీ ఠాకర్సే పరువునష్టం దావా వేశారు. న్యాయమూర్తి తమ తీర్పును చదవడానికి 16 రోజులు పట్టింది. తీర్పు ముగింపులో న్యాయమూర్తి డిక్రీ ఇచ్చారు.

మద్రాస్ నగరంలో 1000 మంది అరెస్టు

తమిళనాడంతటా హర్తాళ్: రైళ్లు, బస్సుల రాకపోకలు బంద్

మద్రాసు, ఫిబ్రవరి 12

మద్రాసు నగరంలో నేడు జరిగిన సంపూర్ణ హర్తాళ్ ఫలితంగా మొత్తం వెయ్యి మంది అరెస్టు అయ్యారని తెలుస్తోంది

పళ్లవరం రైల్వేస్టేషన్ లూటీ జరిగింది. కోడంబాకం రైలుస్టేషన్‌లో కూడా సంఘటనలు జరిగాయి. ఆరు ప్రభుత్వ బస్సులు రాళ్ల దెబ్బలకు ధ్వంస మయ్యాయి.

రాష్ట్ర వ్యాప్తంగా హర్తాళ్ జరుపవలసిందని, తమిళనాడు విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన మండలి ఇచ్చిన పిలుపు మేరకు మద్రాస్ నగరంలో నేడు హర్తాళ్ జరిగింది నేటి ప్రాతఃకాలం నుంచి రైళ్ళు, వాహనాల రాకపోకలలో ప్రతిష్ఠంభన ఏర్పడింది.

తెల్లవారుజామునుంచి నగర శివార్లకు తిరగవలసి ఉన్న దక్షిణ రైల్వే వారి రైళ్లు పని చేయడం లేదు.

కార్మిక నాయకుడు శ్రీ ఎన్. పి. సి. ఆంధోనిపిళ్లై పిలుపునందుకొని వివిధ కర్మాగారాలలోను పోర్ ట్రస్ట్‌లోనూ పనిచేసే 30 వేల మంది కార్మికులపనులకు హాజరు కావడంలేదు. రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్‌లు టాక్సీల కూడా పని చేయడం లేదు.

నగరంలో దుకాణాలు, హోటళ్ళు తెరవలేదు. సినిమా హాళ్లు కూడా ఇవాళ మూసివేస్తారు. ఎగ్మూర్ స్టేషన్‌నుంచి నేటి ఉదయం దూరప్రాంతాలనుంచి రైళ్ళు రావడంగాని వెళ్లడంగాని, జరగలేదు.

నగరంలో పోలీస్ బందోబస్తు కట్టుదిట్టంగా కొనసాగుతున్నది.

తిరుచినాపలి నుంచి తంజావూరు, డిండిగల్ వెళ్ళే రైళ్ళను రద్దు చేసినట్టు తిరుచినాపలి నుంచి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

మద్రాస్ నగరంలో పరిస్థితి మధ్యాహ్నం నుంచి దిగజారే సూచనల కానవస్తున్నట్టు పోలీస్ వర్గాలద్వారా తెలియవచ్చింది.

గృహ దహనాలు, దోపిడులుజరపడానికి కొన్ని రాజకీయ వర్గాలు సంఘ విద్రోహ శక్తులు ప్రోత్సహిస్తున్నాయని ఒక ఉన్నత పోలీస్ ఉద్యోగి చెప్పారు.

పరిస్థితి మెరుగు పడగల్గుతుంటే, కాల్పులు జరిపి అదుపుచేయవలసి ఉంటుందని ఆయన అన్నారు.

అవసరమయితే, అనుమతి పొందనక్కర్లేకుండా కాల్పుల జరపడానికి ఖాళీస్కెర్ కు అదేశాలు ఇచ్చారు. నగరంలో అత్యవసరంగా ఉపయోగించేందుకు సైన్యాని కోరారు.

నాలుగు గంటలకు ఇండ్లకు వెళ్ళి పోవలసిందిగా పౌరులను హెచ్చరించారు.

కర్ఫ్యూ అమలు చేసి [illegible]

సాయంత్రం ప్రకటన జరగగలదని భావించబడుతున్నది. అయితే శాంతి భద్రతలు కాపాడగలమని అధికారులు విశ్వసిస్తున్నారు.

ఆర్కాట్ జిల్లాలో నాలుగుచోట్ల కాల్పులు

ఇద్దరి మరణం: తిరుచిరాపల్లిలో ఒకని మృతి

మద్రాస్, ఫిబ్రవరి 12 :

ఉత్తర ఆర్కాట్ జిల్లాలో హిందీ వ్యతిరేకోద్యమ ప్రదర్శనలపై నాలుగు చోట్ల నేడు పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు. ఐదుగురు గాయపడ్డారు.

[illegible]లో ఉద్రిక్త ప్రభావమూహంపై [illegible] జరిపిన కాల్పుల ఫలితంగా ఒకరు మరణించారు. ఒక బాలుడు గాయపడ్డాడు.

ఉత్తర ఆర్కాట్ జిల్లాలోని వెల్లార్‌పేట్, వర్కూర్, అర్నీ, జోలార్‌పేట పట్టణాలలో పోలీసులు కాల్పులు జరిపారు.

సుబ్రహ్మణ్యం మద్రాసు ప్రయాణం

వృషేర్లి, ఫిబ్రవరి 12 . [illegible] వామా చేసిన కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్రపతిని కల్సుకుని నేటి రాత్రి తన రాజీనామా గురించి చర్చించారు. అటు తర్వాత ఆయన ఎట్టి వ్యాఖ్యానమూ చేయ నిరాకరించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ అలగేశన్ తిరుపురూ మద్రాస్‌కు ప్రయాణ మయ్యారు. [illegible] అంతకుపూర్వం శ్రీ [illegible] సుబ్రహ్మణ్యం టెలిఫోన్‌లో [illegible] మాట్లాడారు.

అధికార భాషా సమస్య :

ముఖ్యమంత్రుల సమావేశం

ఈ నెల 23 న ఏర్పాటు: కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :

అధికార భాషా సమస్యపై శ్రీ నెహ్రూ హామీలను అమలు జరిపేందుకు తగిన దర్యాప్తు చర్చించే నిమిత్తం ఈ నెల 23, 24 తేదీలలో రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఏర్పాటుచేశారు.

కేంద్రమంత్రి మండలి నేడు సమావేశమై 75 నిమిషాలసేపు చర్చించిన అనంతరము ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుకు నిర్ణయం జరిగినట్టు ప్రకటించారు.

సమావేశం తేదీలను ముఖ్యమంత్రులందరికి టెలిగ్రాములద్వారా తెలియజేశారు.

హిందీయేతర భాషావర్గాల ప్రజలకు శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీలకు అనుగుణంగా తగు రక్షణలు కల్పించే విషయంపై చర్చించేందుకై ముఖ్యమంత్రుల సమావేశం చేయనున్నట్టు ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న రాత్రి రేడియో ప్రసంగంలో మాటప్రాయంగా వ్యక్తపరిచారు.

దక్షిణ ప్రాంతం పరిస్థితిపై ఏ రోజు కారోజు తన సహచరులతో సంప్రదించాలన్న ప్రధాని శ్రీ శాస్త్రి నిర్ణయానికి అనుగుణంగా కేంద్రమంత్రి మండలి నేడు సమావేశమైనది.

కేంద్ర సమాచార మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కేంద్రమంత్రి మండలి సమావేశంలో కొంతసేపు పాల్గొని, మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజలతో చర్చించే నిమిత్తం మద్రాస్‌కు వెళ్ళారు.

అధికార భాషా సమస్యపై అభిప్రాయ భేదాల కారణంగా మంత్రి పదవికి చిన్న రాజీనామా సమర్పించిన శ్రీ సి. సుబ్రహ్మణ్యం మంత్రిమండలి సమావేశానికి హాజరు కాలేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం రాజీనామాను ఆమోదించే విషయంలో నేటి సాయంత్రంవరకూ కూడా ప్రధాని శ్రీ శాస్త్రి నిర్ణయం గైకొనలేదు.

మంత్రిమండలి సమావేశానంతరం ప్రధాని శ్రీ శాస్త్రి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకుని గంటసేపు చర్చించారు. దక్షిణ మండలం పరిస్థితి, శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, అలగేశన్‌ల రాజీనామాల విషయం వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాష్ట్రపతిని కలుసుకున్నారు.

అధికార భాషా సమస్యపై పర మావ పరిణామాలను గురించి చర్చించే నిమిత్తం ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుల సమావేశం రేపు జరుగుతుంది.

దక్షిణమండలంలో వివిధ ప్రాంతాలలో సంభవిస్తున్న సంఘటనలను ప్రధాని శ్రీ శాస్త్రి, దేశీయాంగమంత్రి శ్రీ నందా ఎప్పటికప్పుడు తెలుసుకొంటున్నారు.

ప్రస్తుత కల్లోల పరిస్థితులపై ఆలోచన ఉద్యమం విరమణకు మద్రాస్ విద్యార్థిమండలి గైకొన్న నిర్ణయంవల్ల ప్రధానాన్ని కేంద్ర అధికారవర్గాలచాలు శక్తితో గమనిస్తున్నారు. మద్రాసునుంచి నేటి రాత్రే ఢిల్లీకి తిరిగిరానున్న శ్రీ టి. టి. కృష్ణమాచారి అక్కడి పరిస్థితిని ప్రధాని శ్రీ శాస్త్రికి వివరిస్తారు.

—:o:—

శాస్త్రి వాగ్దానంపట్ల రాష్ట్రపరాం సంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : హిందీ వ్యతిరేకోద్యమం ఫలితంగా మద్రాసు రాష్ట్రంలో చెలరేగిన దౌర్జన్యకాండ, అత్యాచారాలు, గృహదహనాలు, హత్యల వంటి జుగుప్సాకరమైన సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లోని మంత్రి వర్గం, అధికార వర్గాల వారికి తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

హిందీని జాతీయ భాషగా రూపొందించే సమస్య అవకతవకగా పరిణమించిందని రాష్ట్ర మంత్రి వర్గ ఉన్నతాధికార ప్రతినిధి వ్యాఖ్యానించారు. ఈ సమస్యపై పెక్కు వర్గాలు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశాలలో చర్చించటం జరిగింది. ఎంతో తర్కన భర్కనలకు గురి అయిన త్రిభాషా సూత్రం ఉండనే ఉన్నది. అయితే ఆసూత్రాన్ని ప్రతిపాదించిన మద్రాసు రాష్ట్రం కాని, కేంద్ర ప్రభుత్వం కాని దానిని సరిగా ప్రచారం చేసి అమలు జరిపే విషయంలో శ్రద్ధ వహించనేలేదు.

ప్రజలను విశ్వాస పాత్రులుగా పరిగణించి ఈ భాషా సమస్య పూర్వాపరాలను వారికి విశద పరచే విషయంలో అన్ని స్థాయిలలోను పూర్తి వైఫల్యమే సంభవించింది.

దానికితోడు గత జనవరి 26వ తేదీ నుండి హిందీ జాతీయాధికార భాష అయినట్టుగా కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా ప్రకటించడంతో అగ్నికి ఆజ్యం పోసినట్టు అయినది. దక్షిణ మండలంలోని వారి అనుమానాలు మరీ ప్రబలమై నవి.

అధికారభాషా సమస్యపై శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీలను లేఖరతుగా అమలు జరపగలమని నిన్న రాత్రి రేడియో ప్రసంగంలో ప్రధాని శ్రీ శాస్త్రి చేసిన మన్నన్నట్టయిన వాగ్దానాలు రాష్ట్ర మంత్రి మండలి, అధికార వర్గాల వారికి పూర్తిగా సంతృప్తి కలిగించాయి. ప్రధాని ప్రసంగం హిందీ వ్యతిరేకోద్యమ వాదులను శాంతింప చేసి, ప్రస్తుత ఉద్యమం ఆగిపోయేలా చేయగలదని వారు ఆశాభావంతో ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వర్యటన జరుపుతున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 6వ తేదీన ఇక్కడికి తిరిగి వచ్చిన పిమ్మట మంత్రి మండలిని సంప్రదించి అవసరమైతే ఈ సమస్యపై కేంద్రానికి తమ అభిప్రాయాలను తెలుపగలరని భావించడం జరుగుతున్నది.

కనీసం పదిహేను ఏళ్ళపాటు ఇంగ్లీషు

అవసరమని నిజలింగప్ప ఘోషం: హిందీ ప్రవేశపెట్టడం ఆపాలని ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 12

అధికార భాషగా హిందీ ప్రవేశపెట్టడాన్ని కొంతకాలం పాటు వాయిదా వెయ్యాలని మైసూర్ ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు పత్రికలవారికి చెప్పారు.

రాష్ట్రాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకి, రాష్ట్రాలకి కేంద్రానికి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకి, అలాగే బోధనా భాషగా కూడా హిందీ ప్రవేశం మరి కొంత కాలం ఆగవచ్చునన్నారాయన.

కనీసం 15 లేక 20 సంవత్సరాల పాటైనా పరీక్షలలో ఇంగ్లీషు భాషే ఉండాలన్నారు శ్రీ నిజలింగప్ప.

మైసూరు ప్రభుత్వం తరపున తాను విద్యార్థులపైన హిందీ రుద్ద పడకుండా సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు.

హిందీ యేతర రాష్ట్రాలపై హిందీ రుద్దబడకుండా ఆయన అన్ని రకాల ప్రయత్నాలు చేస్తామని ప్రకటించారు. "మద్రాస్ సంఘటనలు మనం గుర్తించాలి" అన్నారాయన. "విద్యార్థులకి హిందీవల్ల ఎట్టినష్టం రాకుండా చూడాలి. ఇంగ్లీషు సహభాషగా చేసే, రాజ్యాంగ సవరణ గురించి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "నేను మిగతా వారిని కూడా సంప్రదించనిదే ఖచితంగా ఏమీ అనలేను" అన్నారు. ఇంకా ఆయన ఇలా అన్నారు:

"వ్యతిరేకాందోళన హింసాత్మకం కావడం శోచనీయం."

"తాను మద్రాసు విద్యార్థుల ఆందోళనను వాయిదా వేయడం పట్ల హారం ప్రకటిస్తూ, గాంధీజీ కూడా సత్యాగ్రహం దేశాత్మక మార్గం అనుసరిస్తూనప్పుడు ఆవు చేసారన్నారు. వారు తమ నిర్ణయం అమలు చేస్తారనుకుంటాను."

హిందీయేతర రాష్ట్రాల ముఖ్య మంత్రులు అంతా కలిసి కట్టుగా హిందీని రుద్దడం విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

13వ ఢిల్లీ వెళ్ళుతున్న శ్రీ నిజలింగప్ప ముఖ్య మంత్రితో భాషా సమస్య మాట్లాడతామన్నారు.

—:o:—

రు 14 కోట్ల లోటుతో యు. పి. బడ్జెట్

లక్నో, ఫిబ్రవరి 12 : 14 కోట్ల 91 లక్ష రూపాయలతో ఉత్తరప్రదేశ్ 1965—66 సంవత్సర బడ్జెట్‌ను రాష్ట్ర శాసన సభలో ఆర్థిక మంత్రి నేడు ప్రవేశపెట్టారు. ఆదాయం 247 కోట్ల 74 లక్షలుగాను, ఖర్చు 267 కోట 65 లక్షలుగాను బడ్జెట్‌లో అంచనా వేశారు.

—:o:—

ఫిన్లాండ్ అధ్యక్షుడు కెకొనెన్ ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 : ఫిన్లాండ్ అధ్యక్షుడు కెకొనెన్ భారతదేశంలో పదిరోజులపాటు అధికార పర్యటన జరిపే నిమిత్తం నేడిక్కడికి వచ్చారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్, ప్రధాని శ్రీ శాస్త్రి ఫిన్లాండ్ అధ్యక్షునికి విమానాశ్రయంవద్ద స్వాగతం ఇచ్చారు.

ఆ నెలలకు మంచి ఔషధము

అద్భుత నివారణ పొగాకు లాహరి వర్జము మీ వయస్సు, మొత్తం ఆనెలు ఎన్ని తెలుపుచూరు. 1—50 లు. M O. ద్వారా పంపిన తిన వలసిన విధానముతో పోస్టుద్వారా మందు పంపబడును. Dr ఏ ఆర్. ఖోంసే R. M. P. బన్సు స్టాండు, బరోడా, కడపజిల్లా.

నాటక పోటీలు

శ్రీ శారదా నాటక కళా పరిషత్తు ఆధ్వర్యమున సాంఘిక పౌరాణిక నాటక, నాటికపోటీలు మేనెల 20 వ తేదీ నుండి 24 వ తేదీవరకు కాళహస్తిలో నిర్వహింపబడును. కాన నదరు పోటీలో పాల్గొనగోరుచూ వివరములకు కార్యదర్శికి వ్రాసుకొనవలసినదిగా పరిషత్తు కార్యనిర్వాహకులు తెలుపుచున్నారు.

ఆకాశవాణి

ఆదివారం. ఫిబ్రవరి 14

హైదరాబాద్ -ఎ

405.4 మీ

ఉ. 6. 00 కార్యక్రమ వివరణ 6. 45 భక్తిరంజని 6. 55 సూక్తిముక్తావళి 7. 15 సంకీర్తనం 7. 30 అమరవాణి 7. 45 ఖయాల్ 8. 15 లలిత సంగీతం 9. 00 బచ్చోంకేలియే 10. 00 సర్గం.

మ. 12. 30 చిత్రజగత్ 1. 00 రంగవల్లి 1. 40 హిం. వా 2. 00 ప్రాదేశిక సుగం సంగీత్ 2. 10 ఉ. వా 2. 30 బాలవిహారం 3. 00 మృత్యుతేఖ (నాటిక)

సా. 6. 00 స్థానిక ప్రకటనలు 6. 15 వస్తుతాంశం 6. 20 బి వళె 7. 15 బి వళె 7. 30 నగరవాణి 8. 10 విరామ సంగీతం 8. 45 ప్రసంగం (ఉర్దూ) 9. 15 ఉ. వా 9. 30 ఖయాల్ 9. 45 నవరస్ 10. 05 ప్రసార సమాప్తి

హైదరాబాద్ -బి

కడప

265.5 మీ

విశాఖపట్నం

322.6 మీ

సా. 6. 00 నుండి రా. 9. 30 వరకు

ఉ. 6. 30 ఎ వళె 8. 00 ఎ వళె 8. 30 వి. ఆర్. భవం.

మ. 12. 30 ఎ వళె 2. 10 కె. వి. నారాయణస్వామి 2. 20 ఎ వళె.

సా. 6. 00 ఎ వళె 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 వాద్యగోష్ఠి 8. 00 ఎ వళె 8. 45 ఎస్. గోపాలరత్నం 9. 30 సంగీతామృతం 10. 35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ. 6. 30 ప్రసార విశేషాలు 6. 45 భక్తిరంజని 7. 15 సంగీత శిక్షణ 7. 45 సుబద్ధ సంగీత్ 8. 15 ప్రాంజలి 8. 30 పాలవెల్లి.

మ. 12. 30 మహేంద్రవాడ బావన్నశాస్త్రి 1. 00 రంగవల్లి 1. 40 హిం. వా. 3. 00 హైదరాబాద్ వళె.

సా. 6. 00 స్థానిక ప్రకటనలు 6. 15 వస్తుతాంశం 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 ఫిల్మ్ సంగీతం 7. 45 వీణ 9. 25 విరామ సంగీతం 9. 30 వాద్య పరిచయం 9. 45 లలిత సంగీతం 10. 00 మహేంద్రవాడ బావన్నశాస్త్రి 10. 35 ప్రసార సమాప్తి.

మద్రాస్ -ఎ

416.7 మీ

ఉ. 6.45 మంగళగానం 6. 55 ఆకుల్ వాక్కు 7. 00 తుదిప్పాదలళ్ 7. 15 త. వా 7. 30 చిత్ర గానం 8. 15 టి. రుక్మిణి.

మ. 12. 30 కీర్తనామాల 1. 00 హిందూస్థానీ సంగీతం 1. 40 హిం. వా. 2. 00 త. వా 2. 10 మెల్లిసై 2. 25 అర్. కోమలవల్లి 3. 00 శ్రీయోభిలాషిణి (నాటిక).

సా. 5. 30 డి. వి. వాసుదేవన్ 6. 05 ప్రాంతీయ సెయిదిగళ్ 6.20 గ్రామస్థులకు (తమిళం) 7. 15 త. వా 7. 30 వీణ 8. 00 సుందరవల్లి శ్రీనివాస్ 8. 55 విరామ సంగీతం 9. 30 ఉరై క్కాల్ 9. 45 సంగీతమృతం 10. 30 ప్రసారసమాప్తి.

మద్రాస్ బి

ఉ. 6. 45 ఎ వళె 7. 15 సంగీత మంజరి మంజరి 7. 30 ఎయిబిన్ 8. 15 ఎ వళె మ. 10. 45 ఆటవిడుపు 11. 30 కళారంగం 12. 00 హామశె 12. 30 సూర్యకాంతి 1. 00 వాద్యగోష్ఠి 1. 40 గీత మంజరి 2. 00 మధురగీతం.

సా. 5. 30 పాశ్చాత్య సంగీతం 6. 05 ఎ వళె 6. 35 డి. వి. వాసుదేవన్ 7. 15 క్లారినెట్ 8. 30 వీణ 9. 30 పాశ్చాత్య సంగీతం 10. 35 ప్రసారసమాప్తి.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 'కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ" ఉస్మాన్ గంజి, హైదరాబాదు.

1. తెల్లజొన్నలు	81-90
2. పసుపు జొన్నలు	60-63
3. నల్ల జొన్నలు	57-62
4. వరుసు	140 155
5. కందులు	92-93
6. ఎర్రకందులు (చిన్నవి)	88-89
7. పెసలు	75-87
8. మినుములు	60-70
9. లంకలు	
10 శనగలు	118-123
11. ఉలవలు	45-50
12 బెల్లము	45 55
13 మిర్చి	150-205
14 చింతపండు	80-145
15 ఉల్లిగడ్డ	12-15
16 గోధుమలు	
17 ఎర్రగోధుమలు	
18 మక్కగోధుమలు	
19. కుసుమలు	74-77
20. మర్పులు	145 185
21. ఇలాతి పలుకు చిన్నది	90-110
22. ఇలాతి పప్పు పెద్దది	130-135
23 ఆముదాలు	78-80
24. ప్రతి గింజలు	55-57
25 మంచిమాన	
26 పెద కందిపప్పు	
27 చిన్న కందిపప్పు	
28 మినపప్పు	91
29. పెసరపప్పు	125
30. శనగపప్పు	
31. నిరిశనగపప్పు	110 115
32. లంక పప్పు	
33 ధనియాలు	142 150
34 ఇలాతికాయ	90-95

వెండిమార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 12 సుబ్బారావుగారి చంద్రయ్య, వెండి బంగారం పరికులు, పేది యూంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలో గాము రు.	277
2. వెండి 10 గాములు రు	2-85

సభలు-సమావేశాలు

పశ్చిమ గోదావరి జిల్లా బార్ ఫెడరేషన్ వార్షిక సమావేశం ఈ నెల 14 న కొవ్వూరులో జరుగుతుంది. న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి అధ్యక్షత వహిస్తారు. బార్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ పి. వి. శర్మ అధ్యక్షత వహిస్తారు.

* * *

ఆంధ్ర ప్రదేశ్ గుమాస్తాల ప్రత్యేకసుపర్ సభలు ఈ నెల 13, 14 తేదీలలో హైదరాబాదులో జరుగుతాయి. అధ్యక్షులు శ్రీ కె. కిశోర్‌దత్తు.

* * *

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ (ఎం. ఎల్ ఎ. ఈ నెల 15 వ తేదీన విజయవాడ, గన్నవరం, మాజీవీడు 16 వ తేదీన తిరువూరు, నందిగామ, 17 వ గుడివాడ, కైకలూరు, బందరు, 18 వ అవనిగడ్డలలో పర్యటిస్తారు. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలలో పాల్గొంటారు.

* * *

ప్రఖ్యాత చిత్రకారుడు "బాపు" చిత్రకళా ప్రదర్శనం ఈ నెల 13, 14, 15 తేదీలలో గుంటూరులోని బ్రాడీపేట రెండవ లైను "రుక్మిణి బిలిర్డ్స్"లో జరుగుతుంది. ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్బువారు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు జిల్లా పోలీసు ప్రధానాధికారి శ్రీ సి. ఎం. రాధాకృష్ణ నాయర్ ప్రారంభిస్తారు. పుతపాలక అధ్యక్షులు శ్రీ చేబోలు హనుమయ్య అధ్యక్షత వహిస్తారు.

గవర్నర్‌ల తర్వాత మేయర్‌లప్రాముఖ్యం

నగర అతిథి సత్కారాల సందర్భంలో మేయర్‌లు కోరనున్నట్లు వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : విదేశ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు ఆయా నగరాలకు వచ్చినప్పుడు వారికి ఆదరసత్కారాలను అందజేసేటప్పుడు గవర్నర్‌ల తర్వాత ఆయా నగరాల మేయర్‌లకు అధికృత స్థాయిని యివ్వాలని కోరేటందుకు, మద్రాస్ కలకత్తా, బొంబాయి, అహమ్మదాబాద్‌ల మేయర్‌లు రాష్ట్రపతిని, ముఖ్యమంత్రిని కలుస్తారని హైదరాబాద్ మేయర్ శ్రీ శామారావు చెప్పారు.

భారత్ మేయర్‌ల మండలికి హాజరై వచ్చిన శ్రీ శామారావు కొన్ని తీర్మానాలను ప్రస్తావిస్తూ వాటిలో ఒకటి ఆయా నగరాల, మ్యునిసిపల్ పరిధిలలో తిరిగే బస్సులరాబడిని రాష్ట్రాలు కార్పొరేషనుకు యివ్వాలన్నది ఒక్కటి అన్నారు. అంతేకాదు బండ్లమీదవేసే సుంకంలో కూడా కొంత భాగం కార్పొరేషన్‌లకు యివ్వాలన్న దొక తీర్మానముంది. అలాగే యీ మండలి 4, 5 ప్రణాళికలలో మ్యునిసిపల్ కార్పొరేషన్ అవసరాలకు ప్రాముఖ్య మివ్వాలని కోరింది.

ఈ కలకత్తాలో జరిగిన మేయర్‌లమండలి కోరిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నీటినరఫరా, మురుగు పారుదల, ఆస్పత్రుల నిర్వహణ, ప్రయిమరీ విద్యా నిర్వహణ మున్నగునవి పూర్తిగా కార్పొరేషన్‌లకు యివ్వాలి వుంటుంది.

కార్పొరేషన్ ఆదాయాలను పెంపొందించడానికి మండలి, చేసిన సూచనలను ప్రభుత్వాలు అంగీకరిస్తే కార్పొరేషన్‌లకు ఆర్థిక ఆదాయం పెరుగుతుందని శ్రీ శామారావు అన్నారు.

శ్రీ శామారావు మండలి తీర్మానాలకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం అవకాశమిస్తే నంత సాయపడుతుందని ఆశిస్తున్నా మన్నారు.

—:o:—

విద్యార్థులురాజకీయ నిర్మాతలు కారాదు

గుంటూరు వైద్యకళాశాల ప్రధానాచార్యుల ఉద్బోధ

విజయవాడ, ఫిబ్రవరి 10 : "విద్యార్థులు రాజకీయాలను అర్థం చేసుకొనటం మాత్రమే కాని రాజకీయ నిర్మాతలుకాకూడదని, స్వేచ్ఛన దుర్వినియోగం చేయకూడదని మేధావులైన బానిసలుగ తయారుగాక తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ త్యాగాన్ని ధర్మాన్ని ఆవలంబిస్తూ కోరికలను జయించగల ధైర్యాన్ని సాధించుకోవాలని గుంటూరు వైద్యకళాశాల ప్రధానాచార్యులు డా. పిన్నమనేని నరసింహారావు ఇక్కడ ఉద్బోధించారు. ఆంధ్ర మెడికల్ కళాశాల హాస్టల్ దినోత్సవం నిన్న సాయంకాలం జరిగింది. ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ నరసింహారావు పై విధంగా పలికారు.

కళాశాల సంగీత బృందంవారి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఫాదర్ కురె కోస్ శుభాకాంక్షల పలికారు. శ్రీ టి. సుబ్బారావు థాంక్సు ప్రతిపాదించారు. శ్రీ పి. జానకీరామయ్య సమాధానం చెప్పారు. శ్రీ పి. ఎస్. రామకృష్ణ నివేదిక సమర్పిస్తూ కళాశాల విద్యారంగంలో, క్రీడారంగంలోను సాధించిన ఘన విజయాలను వివరించారు.

డాక్టర్ నరసింహారావు బహుమతుల పంచి పెడుతూ వైద్యకళాశాల ప్రవేశానికి ప్రయత్నంచేసే విద్యార్థులు వ్రాసే పరీక్షకు నోటి పరీక్షకుకూడా సిద్ధంకావాలని సలహా ఇచారు. ఫాదర్ మిరాండా బహుమతులు పొందిన విద్యార్థులను పరిచయం చేశారు. నూతన హాస్టలు నాయకుడు శ్రీ పి. ఎస్. రామకృష్ణకు, గోగినేని హాస్టలు నాయకుడు శ్రీ ఎస్. జగన్నాథరావుకు మొదటి బహుమతులు లభించాయి.

శ్రీమనోహర్‌కు ప్రత్యేక బహుమతిలభించింది. హాస్టలు శుభ్రంగా ఉంచినందులకు శ్రీ ఎం. సీతారామయ్యకు మొదటి బహుమతి లభించింది. క్రికెటులో శ్రీ ఎం. గోపాల్‌కు మొదటి బహుమతి, శ్రీ ఎస్. దామోదరరావుకు రెండవ బహుమతి లభించాయి. హాకీలో శ్రీ పి. సుబ్బారావు టీముకు, సింగిల్స్‌లో శ్రీ జె. సుందరరావు టీముకు, వాలీబాలు శ్రీ జె. సుందరరావు పార్టీకి, టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో శ్రీ బి. వి. వెంకటేశ్వర్లుకు, డబుల్స్‌లో శ్రీ అజిత్‌కుమార్ వెంకటేశ్వర్లుకు, రింగు టెన్నిస్‌లో శ్రీ వి. ప్రభాకరరెడ్డి ఎస్. వెంకటేశ్వరరావుకు, టెన్నిస్ సింగిల్సులో శ్రీ మధుసూదన్ కు, డబుల్స్‌లో శ్రీ మధుసూదన్‌రెడ్డి పార్థసారథికు మొదటి బహుమతులు లభించాయి.

ఏకపాత్రాభినయంలో శ్రీ ఎం. ఆంజనేయులుకి, సంగీతంలో శ్రీ బాబురావుకు, విచిత్ర వేషధారణలో పాములవాడి వేషధారికి మొదటి బహుమతి, విధవ వేషధారికి రెండవ బహుమతి, ముస్లిం గాయకుడు పాత్రధారికి మూడవ బహుమతి లభించాయి. ప్రిన్సిపాలు రెవరెండు ఫాదర్ గార్నర్‌కూడా పాల్గొనారు. శ్రీ ఎస్. జగన్నాథరావు వందన సమర్పణ చేశారు.

ఈ సంఘటన గంగినేని రైల్వేస్టేషన్ వద్ద జరిగింది.

రైల్వే పోలీసువారు విరిద్దరిమీద మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ బి. సుందర్‌లాల్ గారి వద్ద చార్జిషీటు దాఖలు చేశారు.

క్రీడారంగం

పాకిస్తాన్ చేటాస్ గెలుపు

న్యూజిలెండ్‌పై మూడవ క్రికెట్ పోటీ ప్రారంభం

క్రైస్ట్‌చర్చి(న్యూజిలెండ్) ఫిబ్రవరి12 ఇక్కడి లంకాస్టర్ పార్క్‌లో పాకిస్తాన్, న్యూజిలెండ్‌ల మధ్య మూడవ క్రికెట్‌పోటీ నేడు ప్రారంభమైనది. పాకిస్తాన్ కెప్టెన్ హనీఫ్ మహమ్మద్ టాస్‌ను గెలుచుకున్నాడు. భోజన విరామ సమయానికి పాకిస్థాన్ మూడు వికెట్ల నష్టానికి 49 పరుగులు చేసింది.

పాకిస్తాన్ జట్టులో ఈ కిందివారున్నారు: హనీఫ్ మహమ్మద్ (కెప్టెన్) ఖాలిద్ ఇబాదుల్లా, నౌషేద్‌అలీ, జావేద్ బర్కీ, నసీర్ అహ్మద్, మహమ్మద్ ఇలియాస్, నసీముల్ ఘనీ, అసిఫ్ ఇక్బాల్, ఇంతిఖాబ్ ఆలమ్, పర్వేజ్ సజాద్, మఫసిముల్, మసూద్ హుస్సేన్.

న్యూజిలెండ్ జట్టు : జె ఆర్. రెయిడ్ (కెప్టెన్), జి. ఎ. బాట్రిక్, పి. జి. కేమరన్, బి. ఇ. కాంగ్డన్, ఆర్. ఓ కాలిన్ ఆర్. డబ్ల్యు. మోర్గాన్, ఆర్. సి. మోట్జ్, బి. డబ్ల్యు. సింక్లెయిర్, పి. బి. టాస్కాట్, బి డబ్ల్యు. యాలో, జె. టి. వార్డ్, జి. ఎ. స్మిత్టన్,

—:o:—

కొడాలి గ్రామంలో ఘోర అగ్నిప్రమాదం

50 గృహాల దగ్ధం లక్ష రూపాయల ఆస్తి నష్టం

హైదరాబాద్, ఫిబ్రవరి 11—కృష్ణా జిల్లా కొడాలి గ్రామంలో ఫిబ్రవరి 9 వ తేదీ మధ్యాహ్నం 1—30 లకు ఘోర అగ్నిప్రమాదం సంభవించి 50 గృహాలు, ఒక పశువుల కొట్టం, 30 గడ్డి వాములు దగ్ధమై పోయాయని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తల ద్వారా తెలుస్తోంది.

ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అంచనా వేయబడుతోంది.

హైదరాబాద్, ఫిబ్రవరి 11—ఫిషరీస్ డిపార్టుమెంటుకు ఎదురుగా కార్పొరేషన్ స్థలంలో కొత్త మునిసిపల్ కార్పొరేషన్ భవనాలకు మార్చి మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శంఖుస్థాపన చేస్తారని తెలుస్తోంది.



ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ క్రిట్‌హౌస్ 4వ అంతస్తు, దిన్‌షా వాచా రోడ్, బాంబే 1, మద్రాసు నాగపట్నం / స్టీమర్స్

t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

ఇప్పుడు పైనౌక తేది 12-2-65 న మద్రాసు నుండియు, తేది 14-2-65 న నాగపట్నం నుండియు బయలుదేరును. నౌక ఎక్కు యేర్పాటు ఉ॥11 గంటలకునారు క్యేముందు ప్రారంభమగును. నౌక సా॥ 5గంటలకు రేవువదలును. ఆదివారం మద్రాసులో మ॥3 గంటలకు తర్వాత వైద్య పరీక్షకు పోవగలు పయాణీకులు, నౌకలో ఎక్కు లాంచనములకు ఆలస్యంగావచ్చినవారగుదురు. కాన ప్రయాణమునకు అనుమతి పబడదు.

ఇందువలన ప్రయాణీకులకు కలిగినయిబ్బందికి మిక్కిలి చింతిస్తున్నాము.

ఏజంట్లు :

కె. పి. వి. పీర్ మహమ్మద్ లాఫర్ & కో 41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1. ఫోన్: 22761 తంతి "SHIPINDIA"

—:o:—

పండకశాల, నాగపట్నము. ఫోన్: 72 తంతి : 'SHIPINDIA'

గూడూరు గ్రామ పంచాయతి.

కర్నూలు జిల్లా

వేలము నోటీసు

1. ఈ పంచాయతీకి సంబంధించిన (1) వారపు సంత (2 దిన కూరగాయల సంత (3) బండ్ల మెట్ల (4) కమీళాలు (5) మాంసపుమార్కెట్టు (6) బస్సుస్టాండు 1965—66 సంవత్సరమునకు (అనగా 1.4.1965 నుండి 31—3—1966 వరకు) రుసుము వసూలు చేసికొను హక్కు 8—3—65 తేదీన ఉదయము తొమ్మిది గంటలనుండి మరియు అవసరమైన మరు దినములలోను పంచాయతీ ఆఫీసునందు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని వారివల్ల హక్కుదారు పొందినవారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. వేలము నిబంధనలు ఆఫీసు పని చేయు కాలములో వచ్చి తెలుసుకొనవచ్చును.

2. ఈ దిగువ కనబరచిన వాటికి 1965—66 సంవత్సరమునకు సవ్వయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు పెట్టుకోదలచినవారు 8—3—65 తేదీ సాయంత్రము 4 గంటలలోపల తమతమ టెండర్లు, టెండరు డిపాజిట్టు కట్టి ఇచ్చుకోవలెను. టెండరు అదే దినము సాయంత్రము 5 గంటలకు తెరువబడును.

ఈ పంచాయతీకి, కనువుబండికి రెండు ఎద్దులు, నీళ్ల బండికి ఒక ఎద్దు, మైలబండి రెండు దున్నపోతులు నెల ఒకటికి ఎంతకు సవ్వయి చేయునది.

షరతు:— టెండరు నిబంధనలు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవలయును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గూడూరు పంచాయతీ, గూడూరు
కర్నూలుజిల్లా.

తెల్లవెంట్రుకలుండవు

పొగడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేష్ రంజన్" ఆయుర్వేదికి సెంటేడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలనునల్లగా మార్చును. మొదట తెల్లవానిని నల్లగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి పెంచిమాపువ్వు పరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకువ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో గ్రేడెడ్ అప్రెంటిస్‌షిప్‌గా నియమింపబడుటకు అవివాహితులైన భారత పౌరులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ వివరములు, అవసరములు ఈ క్రింద వివరింపబడి యున్నవి.

వయస్సు: 1965 జూలై 1వ తేదీనాటికి 14 మరియు 19 ఏండ్ల మధ్య వయస్సుకలిగియుండవలెను. హెచ్చువయోపరిమితి (i) షెడ్యూల్డు కులము తెగల అభ్యర్థులకు 3 ఏండ్ల వరకున్ను, (ii) కాందిశీకులకు ఒక ఏడాది వరకున్ను ఐ టి ఐ (లేయిలీలకు 1 1/2 సం. వరకున్ను పొడిగించబడును.

అర్హతలు : కనీసము మెట్రిక్ వరకు లేక దానికి సమానముఅయిన స్థాయివరకు చదివి ఉండవలెను. కోరతగినది స్థైన్సు ఒక నబ్బక్కుగా మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణత.

శిక్షణ కాలము : మూడు ఏండ్లు లేక అప్రెంటిస్ చట్టము ప్రకారము కొన్ని వృత్తులకు నిర్ణయించబడు విధముగా నుండును.

స్టయిఫెండ్ : రు. 55—1—58 మరియు అలవెన్సులు. క్రాఫ్ట్స్‌మెన్‌షిప్ సర్టిఫికేట్లు పొందియున్న వారికి రు 56 వంతున ఆరు నెలల కాలము , అటు పిమ్మట రు 57 మరియు అలవెన్సులు.

శిక్షణ ఇచ్చు వృత్తులు : ఫిట్టర్, టర్నర్ మిల్లర్, గ్రైండర్, పేపర్, స్లాటర్ మరియు లేక ప్లేనర్, బ్లాక్‌స్మిత్, షీట్‌మెటల్ వర్కర్, వెల్డర్, (గాస్, ఎలక్ట్రిక్), ప్లంబర్ మిల్‌రైట్ మెకానిక్ (మెయింటెనన్స్)

ఖాళీలో 12 1/2 షెడ్యూల్డు కులములు మరియు 5% షెడ్యూల్డు తెగలు అభ్యర్థులకు కేటాయింపబడినవి.

అభ్యర్థుల ఎన్నిక విధానమునకు ఆధారములు (ఎ) 1965 ఏప్రిల్ 18 వ తేదీనాడు వ్రాత పరీక్ష జరుపబడును.

బి) ఇంటర్వ్యూ, సైకో— టెక్నికల్ టెస్ట్, మెడికల్ పరీక్ష— కార్డైట్ ఫ్యాక్టరీ, అరువంకాడు, నీలగిరి/కాటింగ్ ఫ్యాక్టరీ, ఆవడి, మద్రాసు లేక డి. జి. ఒ. ఎస్.) సర్వనల్ డివిజన్) 18, రాడన్ వీధి, కలకత్తా. 16 వారికి వ్రాసి పొందవచ్చును.

(ప్రాస్పెక్టస్‌లో వివరించబడిన ప్రకారము నిర్ణీత ఫారములోను, అవసరమైన సర్టిఫికేట్ కాపీలతోను దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 12—3—65 మరియు దరఖాస్తుతో పాస్‌పోర్టు సైజు(2"x2 3/4" సుమారు) ఫోటోగ్రాఫు, రు 2— విలువగల (కాస్ పోస్టలు ఆర్డరు షెడ్యూలు కులములు / తెగలవారు 0—50 పైసల) జత పరచి పంపవలెను. కడన: 1 జూలై 1965 నుండి ప్రారంభమగును.

ఉయ్యూరు పంచాయితీ సమితి

టెండరు నోటీసు No 2-64-65

ఈ దిగువ పనులకు సీలుచేసిన టెండర్లు 24—2—65వ తేదీ సాయంత్రం 4 గంటకు ఈ దిగువ సంతకదారునే సమితి ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు అదే రోజు సాయంత్రం 4—30 గం. లకు టెండరుదారు లేక వారివిజలన్న సమక్షమున తెరువబడును. తే 21—2—65 నుండి 23—2—65వ తేదీ వరకు టెండరు డాక్యుమెంట్లు ఆయా అర్థిదార్ల కోరికపై ఆఫీసువారు చేయుకాలములో ఈ దిగువ నుదహరించినరేట్ల ప్రకారము సొమ్ము చెల్లించి పొందవచ్చును. టెండర్ డాక్యుమెంట్ల అరీదు ఏట్టి పరిస్థితులలోనూ తిరిగి ఇవ్వబడదు. కంట్రాక్టు పద్ధతి ఆయా పనుల కెదుగుగా దిగువ నుదహరించబడ్డవి నది. ఏ కారణము తెలుపకనే ఏ ఒకటిగాని లేక అన్ని టెండర్లుగాని నిరాకరించు అధికారం ఈ దిగువ అధికారికి గలదు.

ఆయావనూ కెదురుగా దిగువనుదహరించిన డిపాజిట్ల సొమ్ము ఉయ్యూరు పంచాయితీ సమితి విధులకు గన్నవరం ఎబ్ ట్రెజరీలో చెల్లించవలెను. టెండరు దార్లందరూ ఖర్చులూ కిట్ల ఎలసినది తేదినెలలు, ఫుపీరుగా తమునుకూడా ఆఫీసుకు అందచేయువలెను.

టెండరు డిపాజిట్ చెల్లించి పొందిన పనులను టెండరులో జతపరచవలెను. ప్రతి పనికి విడివిడిగా డిపాజిట్ చెల్లించి పర్మిట్ పనులు పొందవలెను. డిపాజిట్ సొమ్ము చెక్కు ద్వారా గాని, బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారాగాని ఏ పరిస్థితులలోనూ తీసికొనబడదు.

ఆయా పనులకు టెండరుదారు ఎగ్రిమెంట్ పూర్తి చేసి వర్కు ఆర్డరు పొందిన పది రోజులలో పని ప్రారంభించవలెను.

పని నెం.	పనివివరము	ఎస్టిమేటు విలువ	పనిపూర్తి చేయుకాలము	కంట్రాక్టు నడుపుకాలము	కట్టవలసిన ధరావత్తు	టెండరు ఫారం
		రూ			రూ	రూ
(1	పరదవల్ల దెబ్బతిన్న ఇందువల్ల నుండి సుధిరపాడు పోవు రోడు రిపేరు చేయుట	9,500/—	3 నెలలు	కాలము	238	5—10
(2	పరదా వల్ల వెడిన పంద మూరి నుండి సుధిరపాడు పోవు రోడు రిపేరు చేయుట	5,000/—	"	"	125	5—10
(3	పరదదెబ్బతిన ఆలనకపాలెం నుండినని గ్రామం గుంటమూడుగా అంకపాల పోవు రోడ్డు మరమ్మతు చేయుట	4,000/—	"	"	100	5—10
(4	పెదూరు నుండి బి.యస్.కె. రోడ్డున కిబుపు రోడ్డునకు మరమ్మతు ఉ చేయుట	2,000/—	"	"	50	5—10
(5	పెదుమూరు నుండి కాటూరు పోవు రోడ్డునకు పరద మరమ్మతు చేయుట	14,000/—	"	"	350	5—10
(6	ఇందుపల్లి గూడపాడు వెంకటాపురంలోని రోడ్డుకు పరద మరమ్మత్తుల చేయుట	1,500/—	"	"	38	5—10
(7	పి. జి. టి. రోడ్డు నుండి కంపిడికపోవు రోడ్డునకు పరద మరమ్మత్తులు చేయుట	6,000/—	"	"	150	5—10

(సం) ఎ. మోహనరావు,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు,
(ఉయ్యూరు, కృష్ణా జిల్లా)

విజయవాడలో సామూహిక భద్రతకు శ్రద్ధగా కృషి

రౌడీలకు విరివిగా శిక్షలు: జుల్మానాలు

విజయవాడ, ఫిబ్రవరి 10 : విజయవాడ సెకండ్‌క్లాసు బెంచి కోర్టు మేజిస్ట్రేటు శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య గత రెండు మూడు రోజులలో 202 కేసులను విచారించి రు 1070 లు జరిమానాగా విధించారు.

విజయవాడ ఎ. ఎస్. పి. శ్రీ కె. శరణ్యన్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి. సింగరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు అబ్దుల్ రషీద, ఎస్. సట్టాభిరామరెడ్డి, కె. భీమారావుగారలు యీ వేరాలను దర్యాప్తు చేశారు. 20 మంది రవుడీలకు శిక్ష విధించారు. అందులో నలుగురికి నాలుగు వారాల కఠిన కారాగారశిక్ష, మిగతావారికి జరిమానా విధించారు. 22 జూదగాండ్రకు, సినిమా హాళ్ళలో సిగరెట్, బట్టల, టీపీ తాగిన వేరాలకు 14 మందికి, రోడ్డు నిబంధనలను అతిక్రమించినందులకు 111 మందికి జరిమానాలు విధించారు. 13 మంది స్ట్రీ లకుకూడా ఐ. పి. సి. 294 సెక్షన్ క్రింద 12 వారాలు కారాగార శిక్ష విధించారు.

విజయవాడ, ఫిబ్రవరి 8—విజయవాడ గౌరవ సెకండ్ క్లాస్ బెంచి మేజిస్ట్రేటు శ్రీ ఎం. వెంకట్రామయ్య నిన్న నేడు జరిపిన విచారణలో 15 మంది రవుడీలకు శిక్షలు విధించారు. వారిలో అయిదుగురికి నాలుగు వారాలపాటు జైలు శిక్ష విధించి, మిగిలినవారికి జరిమానా వేశారు.

ఒక స్త్రీకి భారతీయ స్మృతి 294 సెక్షన్ కింద వ్యభిచార నేరానికి 12 వారాలు జైలు విధించారు.

వివిధ సెక్షన్లకింద 11మంది జూదరులకు, రోడు నిబంధనలు ఉల్లంఘించిన 90 మందికి కూడా శిక్ష విధించబడినవి.

మేజిస్ట్రేటు మొత్తం 120 కేసులు విచారించి 971 రూపాయలు జరిమానాల కింద వసూలు చేశారు.

విజయవాడ టౌన్ ఎ. ఎస్. పి. శ్రీ కె. శరణ్యన్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి. సింగరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అబ్దుల్ రషీద్, ఎ. ఎస్. ఐ. శ్రీ కె. భీమారావు, శ్రీ పెంటు సాహెబ్ల సహాయంతో ఈదాడులు జరిగినవి.

విజయవాడ, ఫిబ్రవరి 8 : టిక్కెట్టు లేకుండా రైలులో ప్రయాణంచేసినందానికి ఎర్రంశెట్టి రాములకు ఐ. పి. సి. 294 సెక్షన్ క్రింద రు. 25లు జరిమానా విధించబడింది.

పోలీసును కొట్టి రాములును పోలీసు కస్టడీనుంచి తప్పించినందుకు కోవూరి రామయ్యకు, 322సెక్షన్ క్రింద రు.100లు,225సెక్షన్ క్రింద రు. 25లు జరిమానా విధించబడింది. జరిమానా కట్టకపోతే ఒకటిన్నరనెలల కారాగార శిక్ష అనుభవించేటట్లు శిక్ష విధించబడింది.

ది. 24—9—64

మొరార్జీ చాగ్లాలపై షేక్ అబ్దుల్లా నిందలు

మక్కాకు వెళ్తూ ఢిల్లీలో తీవ్ర ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 :

శ్రీ మొరార్జీ దేశాయీనీ, శ్రీ చాగ్లాను, శ్రీ షేక్ అబ్దుల్లా నిన్న నిక్కడ తీవ్రంగా విమర్శించారు.

శ్రీ మొరార్జీ దేశాయి "భారతదేశంలో వున్న ముస్లిములందర్నీ—వారి దేశభక్తిని—శంకిస్తున్నారు. అతనంతటి ఉన్నతస్థాయిగల కాంగ్రెసు నాయకుడు అటువంటి అభిప్రాయాలను కలిగి వుండటం నన్ను దిగ్భ్రాంతుణ్ణి చేస్తోంది" అన్నారు శ్రీ షేక్ అబ్దుల్లా.

శ్రీ చాగ్లా విషయం ప్రస్తావించి "పదే పదే మనవాళ్ళనుకు అలా చెయ్యాలి యిలా చెయ్యాలి అంటూ చెప్పడం తనకుమాలిన పని" అన్నారు. పైగా "మనంతా భారత స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నప్పుడు యీయనగా కొక్కడున్నారు ?" అన్నారు శ్రీ షేక్ అబ్దుల్లా.

"కాశ్మీర్‌కు విస్తరించిన కాంగ్రెస్‌లో ప్రజలకేం ప్రమేయం వుండకుండా అక్కడి స్వార్థాపేక్షకులు కాంగ్రెసును వినియోగించుకొని తీరుతాయి" అన్నారు శ్రీ షేక్ అబ్దుల్లా. రాజధానిలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని, డా. జాకీర్ హుస్సేన్‌ను కలుసుకున్నారు. మక్కాకుపోతూ దారిలో దిగిన తరువాత వేదు బొంబాయి బయలుదేరి వెళ్ళారు.

కాశ్మీర్ వాస్తవ్యులైన ఢిల్లీలోని వ్యాపారులు చేసిన సత్కారసభలో ప్రసంగిస్తూ "కాశ్మీరీయులు ఎలాంటి పరిస్థితుల్లోను ప్రజాస్వామ్య సేకరణమనే హక్కును వదులుకోలేరు" అన్నారు.

పాకిస్తాన్‌కు ఏ సందర్భంలోను తలవొగ్గేటందుకు సిద్ధంగాలేని కాశ్మీరీలు భారత దేశానికి కూడా లొంగరాని తన ఉద్దేశంగా అయిన ఉన్నారు.

"సైన్యాలుపెట్టి కాశ్మీర్‌ను తన ఆదుపులో వుంచుకున్నది భారత్. యుద్ధవిరమణతో కాశ్మీర్‌లోని ప్రజలకు ఎడబాటును తెచ్చి తల్లి బిడ్డలను వేరుచేసింది" అని పేర్కొన్నా అయిన తన ఉపన్యాసంలో.

—:o:—

చుంబీ లోయలో చైనీయుల బలం

క్రమేపీ పెరుగుతున్నట్లు

డా॥ రాజు వెల్లడి

గాంగ్‌టక్, ఫిబ్రవరి 11 : చైనీయులు మంటీలోయలో తమ సైనికుల సంఖ్యను క్రమేపీ పెంచుతున్నారని కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు నేడిక్కడ చెప్పారు.

చైనీయుల బలాన్నిగురించి మనం ఎప్పుడూ తక్కువ అంచనా వేయరాదని ఆయన చెప్పారు. అంతర్జాతీయ సరిహద్దుకు ఈవల మన బలాన్ని కూడా తగినంతగా పెంపొందించామని ఆయన తెలిపారు.

సిక్కింలో తన రెండురోజుల పర్యటన ముగిసిన సందర్భంలో డాక్టర్ రాజు విలేకరులతో మాటాడుతూ చైనా సేనల కేంద్రీకరణ జరుగుతున్నప్పటికీ, పరిస్థితి ఆందోళన పూరితంగా లేదని, చైనీయులు ప్రస్తుతం మిసిలీలతో పరిశోధన ప్రారంభించినట్లు తెలియవచ్చినదని చెప్పారు.

సిక్కిం మహారాజుతో తన చర్చలు మైత్రీ పూర్వకంగా, ప్రయోజనకరంగాను జరిగాయని ఆయన అన్నారు.

—:o:—

"మద్రాసులో ఆందోళన ఒక ప్రచారం"

శ్రీ సత్యనారాయణసింహా అభిప్రాయం

మద్రాసు, ఫిబ్రవరి 11 : మద్రాసులో హిందీ వ్యతిరేక ఆందోళన ఒక రకమైన ప్రచారం జరుగుతుంది. దిని ప్రాతిపదికపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సింహా అభిప్రాయపడ్డారు. కేంద్రం రాష్ట్రాలనుగూడా అడగకుండా నిర్ణయాలు తీసుకుంటుందని మాత్రమే ఆందోళన కలిగించింది. దీనివల్ల ఎంతో నష్టం ఉంటుందనే అతా భావాన్ని ఎందుకు వ్యక్తపరిచారు.

[illegible] ఈ సమస్యను ఎంతమాత్రం పెంచరాదని ఆయన కోరారు. ప్రజలందరూ ఆందోళనను వేయరాదని ఆయన చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళనలో జరిగిన శ్రేణాన్ని [illegible] ఆయన ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు.

రాయి తీసుకుని ప్రధాని శ్రీ శాస్త్రిని పరిస్థితి సంతరించి చేయరించాలని ఆయన పెంచి చేశారు.

దేశంలో అధికార భాషల్నిగురించి ఆయన ప్రస్తావించి కంట్రోళ్ళను ప్రతిభావంతంగా అమలు జరుగవలసిన ఆయన తన వ్యక్తిగతాభిప్రాయాన్ని వెల్లడించారు.

—:o:—

కొత్తగా పరిశ్రమల శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : కేంద్ర పరిశ్రమల నిర్వహణ శాఖలోని పరిశ్రమలు భారీ ఇనుము స్టీలు శాఖలు అలే శాఖగా మార్చివేసినట్లు తెలుస్తోంది.



"అన్ని దేశాలూ చైనాను గుర్తించాలి"

ఫ్రెంచి ప్రధాని ఉద్దేశ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : అన్ని దేశాలు కమ్యూనిస్టు చైనాను గుర్తించినట్లయితే ప్రపంచం అంతటా సంబంధాలను పరిరక్షించుకోవడానికి ఒక గట్టి ప్రాతి పదిక ఏర్పడుతుందని ఫ్రెంచి ప్రధాని శ్రీ పాంపిడో వేడిక్కడ చెప్పారు.

చైనాను గుర్తించడంతో ఫ్రాన్స్ "ఏకాన్ని, వాస్తవాన్ని" గుర్తించిందని శ్రీ పాంపిడో చైనాపై తన అభిప్రాయాలు గురించి తనను ప్రశ్నించిన విలేకరులకు చెప్పారు.

ఇదివరకటి ఇండో—చైనాలో శాంతిని "సంధానాలు, చర్చలు, సంబంధిత కల పార్శ్వం సమావేశం" ద్వారా నెలకొల్పవచ్చునని భారత్, ఫ్రాన్సులు రెండూ నమ్ముతున్నాయని ఆయన చెప్పారు.

—:o:—

పాక్‌కు ఫ్రాన్స్ జలాంతర్గాములు ?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : పాకిస్తాన్‌కు ఫ్రాన్స్ జలాంతర్గాములను సరఫరా చేస్తున్నదా అని అడుగగా, ఫ్రాన్స్ ప్రధాని పాంపిడో ఎట్టి వ్యాఖ్యానము చేయలేదు. ఇప్పుడు ఇంకా ఏమీ మర్యాద అవటం లేదు, అన్న శ్రీ పాంపిడో నవ్వుతూ, "మా ఉద్దేశ్యం చాలా జలాంతర్గాములున్నాయి. కావేవాటంటే చెప్పండి" అన్నారు.

నెహ్రూ హామీల ననుసరించి చట్టరీత్యా చర్యలు గైకొనాలి

హిందీ వ్యతిరేకోద్యమం తీవ్రరూపం దాల్చిందని చంద్ర రాజేశ్వరరావు ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 11 — అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టటం వల్ల, హిందీయేతర ప్రజలు కొనసాగిస్తున్న తీవ్ర వ్యతిరేకోద్యమాల దృష్ట్యా, నెహ్రూ హామీల ననుసరించి కొన్ని దట్టపరమైన చర్యలు తీసుకొనాలని భారత మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావు ప్రధాని శాస్త్రిని కోరారు.

తమిళనాడులో హిందీ వ్యతిరేక తీవ్ర రూపం దాల్చినది. ఈ పరిస్థితిని ఇట్లాగే కొనసాగిస్తే ప్రజాసామ్య ప్రభుత్వ సమైక్యతకే భంగకరం కావటమే కాక, అసలు ఈ ఉద్యమ లక్ష్యమే పాడవుతుందని ఆయన అన్నారు.

హిందీ రాష్ట్రాలలో ఇప్పటికే హిందీయేతర ప్రజలపై ద్వేషాగ్ని రగులుతోంది. ఈ ఉద్యమం ఇంకా కొనసాగితే వారుమధ్య వారి ద్వేషం మరింత ప్రజ్వరిల్లుతుంది. దీనివల్ల ప్రజాస్వామ్య ప్రభుత్వానికే చేటు కలుగుతుంది.

ఈ క్లిష్ట పరిస్థితులతో జేరి పక్షైక్యత కోరే అన్ని రాజకీయ పక్షాలూ, నాయకులు లోకం కలుగ జేసుకొని ఈ ఉద్యమం మరింత క్లిష్టతర మవకుండా ప్రయత్నం చేయాలి.

హిందీయేతర ప్రజల అభిమతానికి వ్యతిరేకంగా హిందీని అధికార భాషగా ప్రవేశపెడితే తీవ్ర పరిణామాలు కలుగుతాయని ప్రజలలో అధిక భాగం, రాజకీయ నాయకులలో అనేకులు ఇప్పటికే గ్రహించారని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

శ్రీ కామరాజ్, కొందరు కేంద్ర మంత్రులూ, రాష్ట్ర ముఖ్య మంత్రులూ హిందీని బలవంతంగా హిందీయేతర రాష్ట్రాలపై రుద్దటం జరగదని ఇదివరకే ప్రకటించారు. స్వర్గీయ నెహ్రూ హామీలను కూడా తు. చ. తప్పక అమలు పర్చి జరగవని వారు ప్రకటించారు.

14 భాషలు మాట్లాడే మన దేశం వంటి సువిశాల దేశంలో భాషా సమస్యను ఎంతో నిష్కాలంతో పరిష్కరించాలి.

"ఈ క్లిష్ట సమయంలో ప్రధాని బృహత్ చైతన్యి అవలంబించి స్వర్గీయ ప్రధాని హామీలకు అనుగుణంగా దట్టపరమైన హామీలు ఇవ్వబడతాయని ప్రకటించాలి" అని శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు.

ఈ సమస్యలో పార్టీ లక్ష్యాలను శ్రీ రాజేశ్వరరావు ఈ క్రింది విధంగా పేర్కొన్నారు

(1) ఇంగ్లీషు బదులుగా ప్రతి రాష్ట్రం లోనూ ఆయా రాష్ట్ర భాషలు అధికార భాషగా వ్యవహరించాలి. (2) అఖిల భారత స్థాయిలో అనుసంధాన భాషగా హిందీని క్రమంగా ప్రవేశ పెట్టాలి. (3) హిందీ యేతరులు కోరినంత కాలం ఇంగ్లీషు అధికార భాషగా ఉండాలి.

—:o:—

హిందీని ప్రవేశ పెట్టిన తీరు

మితవాది కమ్యూనిస్టు వర్గం విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టాలని రాజ్యాంగంలో వున్నప్పటికీ, ఈ సమస్యపై అనేక సంవత్సరాలుగా చర్చ జరిగినప్పటికీ, యిప్పుడు హిందీ అధికార భాషగా ప్రవేశపెట్టిన తీరు పట్ల మంగా లేదనీ, అది శ్రీ నెహ్రూ హామీలకు పూర్తిగా వ్యతిరేకమని కమ్యూనిస్టు పార్టీ మితవాది వర్గం పేర్కొన్నది.

దేశానికి అధికార భాషగా వ్యవహరించ గల స్థితిలో హిందీని వున్నప్పటికీ ప్రజలకు నచ్చని పక్షాన 1965 జనవరి 26 న దానిని అధికార భాషగా చేయటం నిర్వంగా లేదని ప్రధాని శ్రీ శాస్త్రిని సమర్పించిన ఒక విజ్ఞప్తిలో వారు విశదపర్చారు.

మాతృభాష పరిరక్షణకై మద్రాసులోని యువకులు ఆత్మాహుతి కావటం అందరినీ తీవ్రంగా గాయపరిచింది. దీనివలన ఒక సమస్యైన దేని ప్రభుత్వం అన్ని వ్యక్తంగా చేపట్టని స్పష్టమవుతోంది అని వారు పేర్కొన్నారు.

హిందీ బదులుగా హిందీయేతర భాషలను ఆయా రాష్ట్రాలలో యింగ్లీషుకు మాటుగా అధికార భాషగా చేపట్టాలి అనే అభిప్రాయం అక్కడ బలంగా వున్నదని ఆయన అన్నారు.

"మన జాతీయభాషయైన హిందీని ప్రజలు విశదంగా నేర్చుకోవాలి. వివిధరాష్ట్రాల ప్రజల మధ్య సంబంధాలు కాలక్రమేణా హిందీలోనే నెలకొనాలి. హిందీయేతర ప్రాంతాలవారు కోరేంతవరకు ఇంగ్లీషు వాడుతూనే వుండాలి" అని శాసనసభ ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

1963 లో పార్లమెంటులో చేసిన చట్టం అనుసరించి రాష్ట్రాల మధ్య యింగ్లీషులో సమాచారం పంపుకొనటానికి, ఏ రాష్ట్రమైనా కేంద్రంతో యింగ్లీషులో ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుకొనటానికి అంక్షలు విధించరాదని గత డిసెంబరులో న్యూఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం తీర్మానించింది, దానిని అక్షరాలా అమలు జరపాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. "ఈ మధ్యకాలంలో పరిపాలనా వ్యవహారాలలో, కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలలో ఇంగ్లీషును కొనసాగించాలి" అని తీర్మానంలో స్పష్టంచేశారు.

శ్రీమతి లక్ష్మీమీనన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : నేపాల్ రాజు అహ్వానాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఫిబ్రవరి 15, 19 మధ్య ఆ దేశాన్ని సందర్శిస్తారు.

కేంద్ర పాలనలో దేశభాష లన్నింటికీ సమాన ప్రతిపత్తి

పశ్చిమ బెంగాల్ శాసనసభ తీర్మానం

కలకత్తా, ఫిబ్రవరి 11 : పార్లమెంటులోనూ, కేంద్ర ప్రభుత్వపాలనా వ్యవహారాలలోనూ, అఖిల భారత పరీక్షలలోనూ దేశంలోని అన్ని భాషలకు సమాన ప్రతిపత్తి కల్పించాలని పశ్చిమ బెంగాలు శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కాంగ్రెసు సభ్యుడైన డా॥ ప్రతాపచంద్ర చుండేర్ ప్రతిపాదించిన సవరణతో శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

"మన జాతీయభాషయైన హిందీని ప్రజలు విశదంగా నేర్చుకోవాలి. వివిధరాష్ట్రాల ప్రజల మధ్య సంబంధాలు కాలక్రమేణా హిందీలోనే నెలకొనాలి. హిందీయేతర ప్రాంతాలవారు కోరేంతవరకు ఇంగ్లీషు వాడుతూనే వుండాలి" అని శాసనసభ ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

1963 లో పార్లమెంటులో చేసిన చట్టం అనుసరించి రాష్ట్రాల మధ్య యింగ్లీషులో సమాచారం పంపుకొనటానికి, ఏ రాష్ట్రమైనా కేంద్రంతో యింగ్లీషులో ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుకొనటానికి అంక్షలు విధించరాదని గత డిసెంబరులో న్యూఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం తీర్మానించింది, దానిని అక్షరాలా అమలు జరపాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. "ఈ మధ్యకాలంలో పరిపాలనా వ్యవహారాలలో, కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలలో ఇంగ్లీషును కొనసాగించాలి" అని తీర్మానంలో స్పష్టంచేశారు.

'చర్చల ద్వారానే ఇండో చైనాలో శాంతి సాధ్యం'

భారత్, ఫ్రాన్సుల ఏకాభిప్రాయం: ఢిల్లీలో ఫ్రెంచి ప్రధాని పాంపిడో ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 :

అయినప్పటికీ సమావేశం కావడంద్వారా, చర్చలద్వారా మాత్రమే ఇండో-చైనా ప్రాంతంలో శాంతిని నెలకొల్పడం సాధ్యమని ఫ్రాన్సు, భారత దేశాలు విశ్వసిస్తున్నవని ఫ్రెంచి ప్రధాని శ్రీ జార్జెస్‌పాంపిడో నేడిక్కడ ప్రకటించారు.

భారత రాజధానిలో మూడు రోజుల పర్యటనను ముగించుకొని శ్రీ పాంపిడో వేటి ఇదయిన దగ్గరలోని జయపుర్‌కి బయల్దేరి వెళ్ళారు.

విలేకరులతో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఇండో-చైనాలోని పరిస్థితిపై భారత్, ఫ్రాన్సుల అభిప్రాయాలు పూర్తిగా ఒకే విధంగా లేకపోయినప్పటికీ నాటి మధ్య చాలా సామ్యం వున్నదని అన్నారు.

న్యూఢిల్లీలో తన చర్చలు పూర్తిగా ఆనందాయకంగాను, యోజనాదాయకంగాను వున్నవని ఆయన చెప్పారు.

నిన్న జరుగుతున్న సంయుక్త ప్రకటనలో చైనాను గురించి గాని భారత్‌తో దానికి గల సమస్యను గురించి గాని ప్రస్తావించకపోవడానికి కారణమేమిటని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, చర్చలలో ఆ విషయాన్ని చేర్చకపోవడమే ప్రకటనలో ప్రస్తావించకపోవడానికి కారణమని, అలాంటి సమస్యను భారత్, ఫ్రాన్సులు చర్చించకూడదని ఉభయులు అంగీకరించడం జరిగినదని తెలిపారు.

చైనాను గురించి అనలు చర్చించనే లేదా అని అడుగగా ఆసియా ను గురించి మాట్లాడుకొంటున్నప్పుడు చైనాను ప్రస్తావించకుండా వుండడం చాలా కష్టమని ఆయన చెప్పారు.

చైనా కొత్తగా అణ్వస్త్ర బలాన్ని సమకూర్చుకొన్న దుస్థితి దాని నంచి ఆసియా ఖండానికిగల ప్రమాదంపై ఫ్రాన్సు అభిప్రాయ మేమిటని విలేకరులు ప్రశ్నించారు.

శ్రీ పాంపిడో దానికి జవాబిస్తూ, చైనా పొక్కిన రోజులు చర్చించదగిన విస్ఫోటనమని, దాని విషయంలో ఫ్రాన్సు చైనాకి విస్పష్టంగా వున్నదని, కమ్యూనిస్టు చైనాను తాము గుర్తించామని, భారత్ కూడా గుర్తించినదని అన్నారు.

రాజకీయంగా తన భారత్ పర్యటన ముగిసినదని, భారత రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ఢిల్లీ పౌరులకు తనకు యిచ్చిన స్వాగతం మరువలేనిదని ఆయన చెప్పారు.

ముఖ్యమైన ప్రపంచ సమస్యలను గురించి ప్రధానంగా ఆసియాను గురించి ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొనే అవకాశం తనకు కలిగినదని, ఫ్రాన్సు, భారత్‌ల మధ్య ఎలాంటి వివాదం లేనందువల్ల సంప్రతింపులనమస్యే ఉత్పన్నంకాదని ఆయన అన్నారు.

ఇండో — చైనా విషయంలో భారత్‌కు ఎక్కువ శత్రువు వుండడం వల్ల, ఫ్రాన్సుకు కూడా అనేక విధాలా అసక్తి వుండడం వల్ల అక్కడి పరిస్థితి గురించి తాను చర్చించానని ఈ విషయంలో ఉభయ దేశాల అభిప్రాయాలు చాలా దగ్గరగా వున్నవని ఆయన తెలిపారు.

భారత్, ఫ్రాన్సుల భాగ సంబంధాలకు సంబంధించినంతవరకు తన పర్యటన వల్ల సత్ఫలితాలు సిద్ధించగలవని గట్టిగా విశ్వసిస్తున్నానని, ఆయన అన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయ సత్కారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : ఫ్రాన్సు, భారత దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింతగా పెంపొందవలసి వున్నదని ఫ్రెంచి ప్రధాని శ్రీ జార్జెస్ పాంపిడో నిన్న ఇక్కడ అన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవ సభలో శ్రీ పాంపిడో ప్రసంగిస్తూ ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక వ్యాపారం అభివృద్ధిచెంద దానికి ముందు ఒకరి అభిప్రాయాలను ఒకరు అర్థం చేసుకొనడం అవసరమని అన్నారు.

మన సంస్కృతుల ఆధ్యాత్మిక వారసత్వం, ఈ పరస్పరావగాహనను ఎలాంటి పరిమితులు, మినహాయింపులు లేకుండా, అందరి ప్రయోజనం కోసం పెంపొందించుకొనడాన్ని మన కర్తవ్యంగా చేస్తున్నదని ఆయన చెప్పారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయంవారు శ్రీ పాంపిడోకు 'డాక్టర్ ఆఫ్ లాస్' గౌరవపట్టాను యిచ్చి సత్కరించారు. విశ్వవిద్యాలయపు అధ్యక్షుడు భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రెంచి ప్రధానికి పట్టాను అందజేశారు.

ఫ్రెంచి ప్రజాజీవనంలోని వత్తులప్రదాయానికి, ఫ్రెంచి సంస్కృతిలోని ప్రత్యేకతకు శ్రీ పాంపిడో చక్కని ఉదాహరణ అని పట్టాలో పేర్కొన్నారు.

ఆ తర్వాత శ్రీ పాంపిడో తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, భారతీయ చింతనవల్ల, సంస్కృతివల్ల ఫ్రాన్సు ఎంతో అవగాహనను చూపుతున్నదని, ఈ విషయంలో ఫ్రెంచి వారు జరిపిన పరిశోధన గణనీయమైనదని అన్నారు.

శాస్త్రీయ, వైద్య, పారిశ్రామిక రంగాలలో ఫ్రాన్సు, భారత్‌ల మధ్య ఇది వరకే కొంత మార్పిడి జరిగినదని, విద్యార్థులను, పరిశోధకులను తరచుగా మార్పిడి చేసుకొనడానికి గత సంబంధాలు దారితీయగలవని ఆయన చెప్పారు.

—:o:—

నాగభూమి లో భారత పార్లమెంటరీ బృందం

పర్యటన పూర్తి

కోహిమా, ఫిబ్రవరి 11 : భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గం నాగభూమిలో తన పర్యటనను నిన్న పూర్తిచేసుకున్నది. నేటి ఉదయం వీరు కోహిమానుండి కలకత్తా వెడతారు.

ఈ ప్రతినిధివర్గంలో సభ్యులైన శ్రీయుతులు రంగా, మసానీ, రాజన్‌దారువా, దూర్యా చెలు నిన్న రాజఘాట్ వెళ్లిపోయారు.

తనపర్యటన పూర్తి అయిన అనంతరంనిన్న శ్రీ అజిత్ ప్రసాద్‌జైన్ మాట్లాడుతూ, తమ పర్యటన విజయవంతమైనదని, తాము వెళ్లినచోటల్లా ఘనస్వాగతం లభించినదని చెప్పారు.

తమ అభిప్రాయాలకు అనుగుణంగా ప్రదర్శనలు జరపవలసిందిగా గ్రామీణులను అజ్ఞాత నాగనాయకులు భయపెట్టినప్పటికీ వారికి సమర్థన తక్కువగా వున్నదని ఆయన అన్నారు.

ప్రస్తుతంవున్న శాంతి పరిస్థితి కాదనీ, తాము శాంతియుత వాతావరణంలో జీవించాలని రాష్ట్రప్రజలంతా ప్రజలు ఆతురత చెందుతున్నారని ఆయన అన్నారు.

భద్రాచలం ఆలయ పునరుద్ధరణ సంఘం

కొందరి సభ్యుల ఎన్నికపట్ల శ్రీ తెన్నేటి విస్మయం

హైదరాబాద్, ఫిబ్రవరి 9 : భక్త రామదాసు కట్టిన ఆలయాన్ని పడగొట్టాలన్న న్యాయసమ్మతంకాని, నాస్తికత్వమైన, అధికారపూర్వకంగాని వాదంతో ఏకీభవించే కొంత మందిని భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ సంఘం సభ్యులుగా నియమించడం వల్ల నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో తమ ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

అంబా పట్రాయికి పాడ్చులు నిర్మించిన విద్వకుండా ఈ సభ్యులే ఇదివరలో సర్వే అధికారులను ఆటంకపరిచారన్నారు శ్రీ తెన్నేటి విశ్వనాథం.

రాజకీయ వ్యవహారాలకు అతీతంగా పునర్నిర్మాణం ఉన్నందువల్ల తమ ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

—:o:—

ఆంధ్ర బడ్జెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 11—ఫిబ్రవరి 24 వ తేదీనుండి ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ శాసన సభ బడ్జెట్ సమావేశం మార్చి 31 వ తేదీతో పూర్తవుతుంది.

ఫిబ్రవరి 24 వ తేదీ ఉదయం 11 గంటలకు ఆంధ్ర ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి బడ్జెట్ ప్రతిపాదనలను సభకు సమర్పించిన తర్వాత సభ మార్చి మొదటి తేదీవరకు వాయిదా పడుతుంది.

మార్చి 1 వ తేదీన బడ్జెట్‌పై చర్చలకు సభ తిరిగి సమావేశమవుతుంది.

ఇంట్లో చెమ్మదనము చేరుతోందా?

ఎనిసి యొక్క సిమెంట్-వాటర్‌ప్రూఫింగ్ తయారగు

అక్కోప్రూఫ్ వాడి

నీరు చొరకుండా చేసుకోండి

50 కిలోగ్రాముల సిమెంటుకు 1 కిలోగ్రాము చొప్పున అక్కోప్రూఫ్ కలిపి గోడలు, బుంబి పై కప్పులు, నేలలు, కాలువలు, పిట్ట నిలవవుంచే టాంకులు మొదలైన వాటికి వాడితే అవి ఏమాత్రమూ నీరు చొరకుండా ఉంటాయి.

అక్కోప్రూఫ్ వాడి నీరు చొరకుండా చేసుకోండి

మీ దగ్గరలోనున్న ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ బ్రాంచిపద్ద లేక వారి తిన్నీ బ్యూరోపద్ద పైచూపుంతో లభిస్తోంది.

ఎనిసి

ది అస్సోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

IWT-CMI-2976

ఒక ఘనమైన చిన్న రేడియో— నేషనల్ ఎక్కో

మోడలు యు-817

ఈ నేషనల్-ఎక్కో రేడియో పెద్ద సెట్లవలె ప్రపంచపు స్టేషనులను వినిపిస్తుంది, చాలకాలము మన్నుతుంది, పాటలేని సర్వీసు నిస్తుంది. సరసమైన ధరలో లభించే యీ రేడియో పూర్తిగా 'మాన్‌సూపైజ్' చేయబడినది. అందువలన యిది మనదేశపు శీతోష్ణ స్థితిని తట్టుకొని దివ్యముగా పనిచేస్తుంది.

మోడలు యు-817:

ఎఫ్/డిసి సెట్. 8 వాల్వులు మరియు రెక్టిఫైయర్. 8 పేజ్ క్యాంటిలు. పొగమైన ప్లాస్టిక్ క్యాబినెట్. రు. 235.00

ఎక్స్‌టైల్ డ్యూటీతో సహా; పన్నులు అదనము

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లి.

బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ

బెంగుళూరు . విశాఖపట్నం . పాట్నా

నేషనల్ ఎక్కో

ధ్వనికి జీవకళ నిస్తుంది

IWT-GRA-2976

"ఎదురుమొండి పంపింగు స్కీము అమలులో జాప్యం

కేంద్రమంత్రి శ్రీ కె. ఎల్. రావు ఆశ్చర్యం: తక్షణ సహాయానికి రైతులకు వాగ్దానం

అవనిగడ్డ, ఫిబ్రవరి 10—"1962 ఫిబ్రవరిలో మంజూరు అయిన ఎదురుమొండి పంపింగు స్కీము ఇంతవరకు పూర్తి కాకపోవడం ఆశ్చర్యంగా వుంది. ఇది వాకు చాలా విచారం కలిగిస్తున్నది. ఇంతకా ఆలస్యమైన ఇంత చిన్న సమస్య ఇతర ప్రాంతాలలో ఎక్కడైనా వున్నదా ? ఇది దేశానికి చిరత కష్టం" అని కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎల్ రావు రైతుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

వచ్చే రబీకాలం మూడునేల ఎకరాల సాగుకు అవసరమైన నీళ్ళను జూన్ నెల నాటికి చేయించగలనని కూడా ఆయన రైతులకు వాగ్దానం చేశారు.

కృష్ణాజిల్లా నివిరాలాకా ఎదురు మొండిపద్ద నీళ్ళాటు చేసిన ఈ సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ నీళ్ళమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఇంజనీర్లు శ్రీయుతులు టి. మల్లారెడ్డి, జగపతిరాజు, పి. ఎస్. రెడ్డి, ఎం.ఆర్. వారిస్ (ఆమెరికా సలహాదారు) జిల్లాపరిషత్తు శ్రీ అజ్మత్‌అలీఖాన్ ప్రభృతులు ఈసమావేశంలో పాల్గొన్నారు. నందిగామ పరిషత్తు అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ, నందిగామ అధ్యక్షులు శ్రీ సైకం రామప్పయ్య గార్లు, మంత్రులు, పెద్దలు స్వాగతం చెప్పారు.

ఆరంభంలో జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మండిక వెంకటకృష్ణారావుగారు ఈ పథకాన్ని గురించి ఇలా వివరించారు :

"స్కీము 62 ఫిబ్రవరిలో శ్రీ శ్రీ. శ్రీ. బల్లారి సత్యనారాయణగారి సహాయంతో తొమ్మిది వర్షాలు మంజూరు అయింది. స్కీము ప్రారంభించి రెండు సార్లు లక్షలు కర్చాలు [illegible] వారికి నష్టదానికిరుపు పెట్టారు. రెండు లక్షలు సంవత్సరాలు అర్థరాత్రి యిచ్చారు. 1964 తొలి పరిషత్తులో నాల్గువ్వర లక్షల ఖర్చుతో పంపింగ్ స్కీముకు నిధ్యరేపవ్వలంచేసే నిమిత్తం పేరొక్క స్కీము ఎలిగ్జిస్టింగ్ పోర్టు అమోదించి మంజూరు చేసింది. అక్కడితో ఆగింది. ఆయిదు నేళ్ళ ఎకరాలు నీటి సమ్మయి మంజూరు అయిన మూడు సంవత్సరాలనుండి రైతులు నీటి సమ్మయికి యెదురు చూస్తూ వున్నారు. ప్రస్తుతం చిన్న సంపులు క్రింద పన్నెండు సంవత్సరాల ఎకరాలు మాత్రం సాగు చేస్తున్నారు. ఎకరానికి ఈ సంవత్సరం 15 నుంచి 20 బస్తాల పంట పండింది. దేశంలో ఆహార స్థితి క్లిష్టంగా వున్న ఈ సమయంలో ఇటువంటి అపూర్వ విషయాలు ఆటంకాలు కల్పించడం శోచనీయమని" కనుక జాగ్రత్త వాటికి స్కీములు పూర్తి అయి నీటి సమ్మయి చేయించాలని శ్రీ కె. యల్. రావుగారిని, బందరు భూములు పంపిణీ

గుంటుల పంచాంగం

శ్రీ క్రోధి సంవత్సరం మాఘ శుద్ధ ద్వాదశి 1965 సంవత్సరం ఫిబ్రవరి 13 శనివారం. మాఘ శుద్ధ ద్వాదశి: వ. 1-4 వరకు; త. 2-45 వర్జ్యం: వ. 3-41 నుండి 5-10 వరకు

1965 సంవత్సరం ఫిబ్రవరి 14 ఆదివారం మాఘ త్రయోదశి: వ 10 33; పుష్యమి: రా. 1-0; వర్జ్యం: వ. 10-10 నుండి 11-39 వరకు

ఆంధ్రపత్రిక

ఒకరోజున యువరించిన
వరవర యుక్రియను తన పరంబునకు దా
వొరులకు నవి చేయకునికి
పరాయణము వరుస ధర్మవతియులకెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సంవత్సరం మాఘ శుద్ధ ద్వాదశి శనివారం

ప్రధాని విజ్ఞప్తి

—:o:—

దక్షిణ రాష్ట్రాలలోను పెంగాలులోను హిందీ వ్యతిరేకోద్యమం ఎందుకు ప్రారంభమైందో ప్రధానికి అర్థంకాలేదని, దాని పరమార్థాన్ని వారు గ్రహించలేదని అనడానికి ఆస్కారం లేదు. కాని వారు ఈ సమస్యపై చేసిన రేడియో ప్రసంగం సమస్య పరిష్కారానికి దోహదమిచ్చేదిగా లేనందుకు విచారపడవలసి వస్తున్నది. మనం ఇంగ్లీషుభాష కొనసాగించడం విషయమై లోగడ శ్రీ నెహ్రూ కొన్ని హామీలు ఇచ్చి వున్నారు. అవేవో అందరికీ తెలిసినవే. ఇంగ్లీషు సహఅధికార భాషగా హిందీ భాషేతర ప్రాంతాల వారు వద్దనేవరకు కొనసాగుతుందన్నది వాటిలో ముఖ్యమైనది. ఈ హామీని పాలిస్తామని శ్రీ శాస్త్రి హామీఇచ్చారు. అందుకు సంతోషించవలసిందే. దక్షిణ రాష్ట్రాల భయం ఈ హామీని ఇచ్చారో లేదో అనే విషయంలో కాదు. వాటిని పాటించకపోవచ్చునే విషయం లోనే.

ఈ హామీల నట్లు ఎట్టి భయాందోళనలు అనవసరమని వాదించి లాభం లేదు. ఇటీవల ప్రధాని శాస్త్రి విశ్వభారతి స్నాతకోత్సవంలో మాట్లాడుతూ ఇంగ్లీషున్ను కొంత ఈసడించారు. అది తీవ్రకు ఇష్టం కాని అధికార భాష అని, దేశంలో ఎల్లకాలం ఇంగ్లీషు వుండాలని కోరడం కిన్నా అవమానకరమైన విషయం వుందిదని అర్థం వచ్చేట్లు మాట్లాడి వున్నారు. ఆ అభిప్రాయం ప్రధానికే వున్నప్పుడు తక్కిన హిందీ దురభిమానులలో అది ఎంత తీవ్రంగా వుంటుందో ఊహించవచ్చు. వారు తమ పలుకుబడితో అధికార భాషగా హిందీ వ్యాప్తికి కేంద్రం మీద ఎంతైనా ముందు ముందు ఒత్తిడి తీసుకురారని ఇంగ్లీషును త్రోసివేయరని ఎక్కడ వుంది?

అందుకే నెహ్రూ హిందీ భాషేతర రాష్ట్రాలకిచ్చిన హామీలకు శాసనం ద్వారా రక్షణ కల్పించవలసిందని అందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించవలసిందని కోరడం జరుగుతున్నది. ఈ కోరిక అతిరంజితమైన భయంవల్ల పుట్టినట్టిదని వాదించవచ్చు కాని ఆ భయం మాత్రం వున్నది. లేదనడానికి వీలులేదు ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అలగేశన్‌లు కేంద్ర మంత్రివర్గంలో తమ పదవులకు రాజీనామా ఇచ్చారంటే నిర్హేతుకంగా ఇవ్వలేదు. వారు కూడా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న భాషా విధానాన్ని ఆమోదించలేక రాయినారనే గ్రహించవలసి వస్తుంది. శ్రీ నెహ్రూ హామీలను రుజువులతో స్పష్టం చేయాలని సూరుకూడా కోరినట్లు తెలుస్తున్నది. నెహ్రూ హామీల అమలు విషయంలో ఎటువంటి భయం అనుమానం లేకపోతే వారు ఈ పని ఎందుకు చేస్తారు? కాబట్టి దక్షిణ రాష్ట్రాలవారికి వున్న భయం, అనుమానం నిష్కారణమైనవి కావని కేంద్రం గ్రహించాలి. వీటిని తొలగించడానికి శ్రీ శాస్త్రి తమ రేడియో విజ్ఞప్తిలో ఎటువంటి ప్రయత్నం చేయలేదు. నెహ్రూ హామీలను ఎటువంటి అరమరికలు లేకుండా అమలు జరుపుతామన్నంత మాత్రాన ప్రయత్నం జరిపినట్లు కాదు. నిజంగా శ్రీ శాస్త్రికి నెహ్రూ హామీలను అమలుజరపడమే ముఖ్యధ్యేయమైతే అయిన గాని, జోయాంగ మంత్రి శ్రీ సందాగాని రాజ్యాంగాన్ని అందుకు అనుకూలంగా సవరించడానికి వ్యతిరేకించవలసిన అవసరం కనిపించదు. ప్రధాని విషయం ఏమైనా సందా మాత్రం ఈ విషయాన్ని చాల స్పష్టంగా చెప్పివేశారు. హిందీ అధికార భాషగా వుండికి తీరదని, రాజ్యాంగ సవరణ అనవసరమని అన్నారు. అధికార భాషా చట్టం ఒకటి వున్నదని అయన ఉదహరించారు అటువంటి చట్టం ఒకటి ఉన్నప్పుడు అందుకు అనుకూలంగా రాజ్యాంగాన్ని సవరిస్తే వచ్చిన నష్టమేమిటి? దాన్ని శ్రీ సందా వివరించలేదు. ఇటువంటి సందిగ్ధపు మాటలవల్లనే అనుమానాలు అధికం కావడం జరుగుతున్నది.

శ్రీ సందా అధిపత్యం క్రింద వున్న జోయాంగ శాఖ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలు హిందీలోనే జరగాలన్నది దాన్ని కాదనడానికి లేదు. శ్రీ భక్తి దర్శన్ ఈ విషయాన్ని బయటపెట్టి వున్నారు. ఇటువంటి నిర్ణయం చేసినప్పుడు నెహ్రూ హామీలు ఏమైనాయి? అధికార భాషా చట్టం ఏమైంది?

ఈ అనుమానాలు తొలగాలంటే రాజ్యాంగాన్ని సవరించి నెహ్రూ హామీలను గట్టిపరచాలి. కట్టడి జేయాలి. జోయాంగ ఐకమత్యం సంరక్షణ కోసం ఇది అవసరం.

—:o:—

జీతం రు. 1000 లు దాటి రాదు

— లోహియా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11: కాంగ్రెసు అన్ని వ్యవహారాలలోను వ్యతిరేకం సంపాదించుకుంటున్నదని శ్రీ రామమనోహర్ లోహియా యిక్కడ విమర్శించారు.

పోయిన్నటి వరకు మరొకటిగా వుండే కాంగ్రెసు ప్రభుత్వం అవినీతిపరులలోను వ్యంగ్య ప్రవృత్తిని కలిగివున్నదన్నారాయన.

ప్రభుత్వంగాని ప్రభుత్వేతరగాని ఏ సంస్థలోనైనా ఏ ఉద్యోగికైనా జీతం 1000 రూపాయలు దాటకూడదని అన్నారు శ్రీ లోహియా.

"ప్రస్తుతంవున్న ప్రభుత్వోద్యోగులల్లో కనీసం కోటిమంది ప్రభుత్వోద్యోగులలో అరకోటిమందైనా అనవసరం. వాళ్లను యిప్పుడున్నవాటిన్ని ప్రయోగాత్మకమైన ఉద్యోగాల్లోకి పంపడం మేలు".

ప్రభుత్వం పై కెంద్ర పద్దతులు అనలంటిస్తే 1500 కోట్లు ఆదా అవుతుంది అన్నారు శ్రీ లోహియా.

బోపాల్స్, ఫిబ్రవరి 11: గుజరాత్ అధికారి శ్రీ జాన్‌హామన్‌సన్, వివాహమాడి స్కాండినేవియన్ అనే ఆమె తన 'వివాహాన్ని' రద్దు చేసుకోవడం పట్నానికి భీమాచేసింది.

దండకారణ్యం, గోదావరి ప్రాంతాలలో

విశేష ఖనిజ సంపద

సుప్రసిద్ధ ఆంధ్రమహాకవులు శ్రీ శేషయ్య, వేటూరి సూర్యనారాయణమూర్తి గారిచే దండకారణ్య మను పేరు పెట్టబడిన ప్రాంతానికి చెందు ఖమ్మం జిల్లా కొత్త పంచాయతీలు పంచి జిల్లాలుగా గుర్తించినది. అక్కడి జనుల యొక్క ఆర్థికపరిస్థితులు, అక్కడి సారవంతమగు భూమిని గురించి, భారతప్రభుత్వము తూర్పు పోలిస్తాను నుండి వీరస్థితులై వచ్చినవారిని, ఆ తరువాత అన్య రాష్ట్రాల వారిని అక్కడి పునర్నివాసం చేయుటను, ఆ ప్రాంతపు పురోభివృద్ధిని పిన్నయిందికి. అక్కడి ప్రకృతి సంపద నాధారము చేసుకొని విశిష్ట పరిశ్రమ లభివృద్ధి చెందగలవు. దక్షిణలోని జైలులేల పరిస్థితి పులుపుండి విశాఖపట్టణము రేవును కొత్తగా వెస్తున్న రైలుమార్గపు సహాయముతో అభివృద్ధి, ఆ ప్రాంతానికి అనుకొనియున్న గోదావరి ప్రాంతపు విశాల బొగ్గు భూముల అభివృద్ధితోపాటు, సంభవ మగుచున్నది. ఈ రెండు ప్రాంతముల ముఖ్యమగు పారిశ్రామిక ఖనిజముల నిధులు, వాటిపై నాధారపడి పాద్యమగు ఖనిజ పరిశ్రమలు స్థూలముగా క్రింద పియబడినవి. ఈ సమిష్టి పురోగమనములో విశాఖ పట్టణమునకు ఉక్కు కార్మికాలా పెంకొద్దేందుకు గల సవరణాకమును గూర్చి కూడ వివరింపబడినది.

ఖనిజముల నిధులు

ఖమ్మం జిల్లాలోని కైలతీలా పర్వతము లన్నీ ఉక్కుశీటికి చెందు ఖనిజపు రాతి నిధులున్నవి. ఇవి ప్రపంచములోని మిక్కిలి పెద్ద నిధులుగా ఎంచబడుతున్నవి. ఈ పర్వతములు ఉత్తర దక్షిణ దిశలుగల రెండు సమాంతర వంకుర్లు. వీటిలో తూర్పు పర్వతపు దక్షిణపు కొన పదమటికి వంపు తిరిగియున్నది. ఈ పర్వతములు 900 మీటర్ల నుండి 1,200 మీటర్లకు మించిన ఎత్తున్నవి. తూర్పు పర్వతపు దరియందు బయోపద్ద కట్టబడుతున్న చిరికి రైల్వే స్టేషనుకు సైరతిగా మిక్కిలి ఎత్తైన పర్వత శిఖరము 1275.6 మీటర్ల ఎత్తు ఉన్నది. ఈ పర్వతములు ప్రపంచములో తెల్ల అత్యంత పురాతన శిలాసంపాతి యగు 'కైలతీలా' ఖనిజపు రాతి సంహతి' చే వేర్పడినవి. ఈ పర్వతములపై ఖనిజ ఖనిజపు రాతి నిధులు 10 పెద్దవి కలవు. వాటిలో పదు నిధులు (సంఖ్యలు 1, 2, 3, 4 5) పడమటి పర్వతముపైన, నాలుగు నిధులు (సంఖ్యలు 8, 10, 11, 14) తూర్పు పర్వతముపైన, 13 వ సంఖ్య నిధి దక్షిణ పర్వతపు పడమటి చివరన వున్నవి. ఈ నిధులలో, చిన్న నిధులలో కలిపి, 115.3 కోట్ల మెట్రిక్ టన్నుల ఖనిజపురాయి దొరుకును. వీటి ముఖ్య ఖనిజము హెమటైటు. ఈ ఖనిజపురాయి ఉక్కుశీటికి చెందినది. మిక్కిలి శుద్ధమగు మ్యాంగనీస్ ఖనిజపు రాయి (ఖనిజము 63–70 శాతము) 2, 3, 4, 5, 11, 13, 14 వ సంఖ్యల నిధులలోను, ఎక్కువ భాగము జీటరైటుగా మారి పలుచని పొరలు గల రాతుకపు రాయి ఖనిజము 55—67 శాతము), 1, 8, 10 వ సంఖ్యల నిధులలోను అధికముగ నున్నవి.

భారతప్రభుత్వము జపాను ప్రభుత్వముతో నిర్వరచుకున్న రీతులలో ఒప్పందం వివరాలను, ప్రతి యేటా 60, 70 లక్షల ఖనిజపు రాయి భారతదేశమునుండి జపానుకు ఎగుమతి యగుట, దానిలో 40 లక్షల టన్నుల ఎగుమతి కైలతీలా నిధులనుండి 1966 నుండి మొదలగుట, జరుగవలసి యున్నవి. విశాఖ పట్టణము రేవుమండి, అరకు, కోరాపుట్టి, జయపురం, జగదల్‌పూర్ ద్వారా కైలతీలా వరకు వేయబడుతున్న రైలు మార్గము వలన ఈ విశాల ప్రాంతపు జపాను ముఖ్యమైన తవ్వకి చేకూరగలదు.

సున్నపురాయి

కాంగ్రెసులోయలోను, అక్కడనుండి ఉత్తరముగా ఇంద్రావతి నదికి దాటి వ్యాపించిన జూడిన పన్నా సున్నపురాయి పొరలు గల శిలా సమూహముగ నున్నది. ఈ కాంగ్రెసు 'సున్నపురాయి' 'ఇంద్రావతి శిలసంహతి' కి చెందినది. ఈ శిలా సమూహము ప్రపంచములో విస్తారముగ పడువగల జీవ సృష్టి యొక్క ఆరంభదశలో వేర్పడిన, అతి పురాతన మైనది. ఈ సున్నపురాతి సంపద సమారు 140 మీటర్ల మందము గలిగి క్రింది 15—24 మీటర్ల భాగము, పై 9—83 మీటర్ల భాగము నీలకాపుయముగను, మధ్యని 6—52 మీటర్ల భాగము సీమెంటు శిలేటిగను (సున్నము 41—47 శాతము, మగ్నీషియా 4 శాతములకు లోపు) ఉన్నది. పదులోట్ల (1) కమ్మపల్లి—జేపరగోడ, (2) జేరపాలెం—భద్రపురం, (3) జగదల్‌పూర్—సున్నారోడ్డు, (4) మాడపాలెం—కుటుంబర్, (5) కుటుంబరుకు అగ్నేయ దిశన మూడు కిలోమీటర్ల దూరములో సీమెంటు శ్రేణి సున్నపురాయి, పై భాగానికి చెందిన నీలకాపుయపైన సున్నపురాయి లేకుండా, కొద్ది మట్టితో మాత్రమే కప్పుకొని గాని అగుపడుతూ గాని యున్నది. ఈ పదులోట్ల సీమెంటు శ్రేణి సున్నపురాయి సమారు 61 కోట్ల టన్నుల దొరుకును.

ఇంద్రావతి శిలసంహతి యొక్క రెండవ తుదికి మధ్యనున్న కలదు. ఇక్కడ సున్నపురాయి పక్కనున్న వంకలలో కనబడుచున్నది. దీనిలో కూడ కొంత భాగము సీమెంటు శిలేటి చెందినది.

జగదల్‌పూర్ మధ్యన భూములలోని 'కాంగ్రెసు సున్నపురాతి' లో ఖనిజపు చేయు పెద్ద బట్టీలను బ్లాస్టు ఫర్నేసులలో నుపయోగపడు భాగము (సిలికా అల్యూమినా కాకి 11.5 శాతముకు లోపు, మగ్నీషియా 5 శాతముకు లోపు) కూడ గలదు.

డోలోమైటు

కాంగ్రెసు సున్నపురాతి సమూహములోని సున్నపు 'జగదల్‌పూర్ షీల్' సమూహములో డోలోమైటు పట్టీలు జగదల్‌పూర్‌కు ఆగ్నేయ దిశ 32 కిలోమీటర్ల దూరంలో సుంది సభ్యులుకల దానితో బూ సర్పలు కొనసాగాలని రస్యం అంటున్న. దేనివా విరాగ యుధీకరణ సమావేశంలాంటి తీరులో యీ సమావేశం సంప్రదింపులూ పుండాలని రస్యభాష. అమెరికా యింటికు పూర్తిగా వ్యతిరేకిస్తోంది.

శ్రీ చక్రవర్తి తమ ప్రసంగంలో సమితి బకాయిల విషయంలో అవలంబిస్తున్న విధానం అాతో పేదో తేల్చుకోగలది కాక పోవడంమాట నరే అటుంచి సమితికే దెబ్బతగలకుండా చూడాలి అని హెచ్చరించారు.

"నిజానికి ఆఫ్రో ఆసియా దేశాలు 19 వ సమావేశం కొనసాగుతూవుండే విధంగాను, రాజకీయ, ఆర్థిక, యితర సమస్యలను సానుకూలం చేయగలదీ అనుచ ఒకవేళ తీసి నూరించాయి. ఒకవేళ యిప్పుడు కూడా వెనక్కి యోచించి పిలిచితే ఆ పద్ధతిని స్వీకరించడం భాగ్యమే నేనో నడుకుంటున్నాను" అన్నారు శ్రీ చక్రవర్తి.

ప్రస్తుతం సమితి దుస్థితి కేవలం ఆర్థిక కారణాలతో ముడిపడిలేదు. ఇందుకు రాజకీయమైన కారణాలే ముఖ్యమై వున్నాయి. పైగా ఆర్థిక సంక్షోభ మెక్కువే కారణం వలే సమితి ఎక్కువరోజులు ఎలా వాయిదా పడుతుంది" అని శ్రీ చక్రవర్తి ప్రశ్నించారు.

—:o:—

ఢిల్లీలో కమ్యూనిస్టు కార్యకర్తల ప్రదర్శన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుల దాడికి తమ నిరసనను తెలుపుతూ దాదాపు 200 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు నిన్న ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ముందు గంటసేపు ప్రదర్శన జరిపారు. పట్టిణ వియత్నాంపుచి అమెరికా సేనలను తక్షణమే ఉపసంహరించివేయాలని వారు కోరారు.

రాజ్యసభలోని కమ్యూనిస్టుపక్షం వాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా, స్థానిక కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు జోగేంద్రశుక్ల, ఎం. ఫరూక్షీలు ప్రదర్శకులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఆ తర్వాత ప్రదర్శకులు అమెరికా రాయబారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

ఉత్తర కొరియాకు కోసిగిన్ పయనం

పెకింగ్, ఫిబ్రవరి 11: సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ నేటి ఉదయం చైనా ప్రధాని చౌ—ఎన్‌లైతో చర్చలు సుగింపుకొని బీజింగులో ఉత్తరకొరియా బయలుదేరి వెళ్లారు. చౌ ఎన్—లై సమావాన్నాశయానికి వచ్చిన శ్రీ కోసిగిన్‌కు వీడ్కోలు యిచ్చారు.

కమ్యూనిస్టు వాయకులు తియోడోర్ డ్రెజ్నెవ్, నికోలయ్‌పోడ్గార్నీ, అలెక్సాండ్ మికోయన్‌లకు తమ అభినందనలను తెలియజేయవలసిందిగా చౌ, కోసిగిన్‌కు కోరారు.

శ్రీ కోసిగిన్ ప్రత్యుత్తరమిస్తూ తమ సమస్యలను పరిష్కరించుకోవడంలో చైనా వైఖరులు మారిరావుకోవడంపని తాను విశ్వసిస్తున్నట్లు అన్నారు.

రోడ్డురవాణా సంస్థ కృషి

జగత్యాల్ సభలో

శ్రీ వి. బి. రాజు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11: జాతీయం చేయబడిన పరిశ్రమ విస్తరణకు ఉత్తమ సేవ చేయగలిగినవుడు జాతీయ విధానం విజయవంతమైనట్లు చెప్పగలమని ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు మొన్నరాత్రి జగత్యాల్‌లో చెప్పారు.

జగత్యాల్‌లో 30 వేల రూపాయలఖర్చుతో నిర్మించిన బస్సుస్టాండుకు ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ రాజు పైవిధంగా అన్నారు.

ప్రస్తుతం రోడ్డురవాణా సంస్థను ఎం. ల్కాంటున్న సమస్యలలో ముఖ్యమైనది పాతబస్సులు అసంఖ్యాకంగా వుండడమని, సుమారు 500 పాతబస్సుల స్థానంలో వెంటనే కొత్తవాటిని ప్రవేశపెట్టవలసి వున్నదని, ఈ కార్యక్రమం త్వరితంగా జరిగునే నర్వీసు మెరుగుపడగలదని ఆయన అన్నారు.

శాసనసభ్యులు శ్రీ లక్ష్మీనరసింహారావు శ్రీ వి. బి. రాజకు స్వాగతం చెబుతూ, ప్రయాణీకుల ఇబ్బందులను గురించి వివరించి, శ్రీ రాజు అధ్యక్షతలో ఇవి తొలగించబడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన కరీంనగర్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జె. రామారావు మాట్లాడుతూ, జాతీయం చేయబడిన బస్సులు ప్రయాణీకులను వివిధ ప్రయోజనాలు చేకూర్చిన మేరలో సంతోషం లేదని, అయితే వంద విస్తరణాలో కొన్ని లోపాలు కలవని చెప్పారు.

శ్రీ వి. బి. రాజు ప్రసంగిస్తూ, సంస్థ నిర్వహణలో కొన్ని లోపాలు కలవని అంగీకరించారు.

ఇవి మునుపిలకన్నా నవని, వీటిని తొలగించడానికి కొంతకాలం పడుతుందని ఆయన చెప్పారు.

వరంగల్ డివిజనల్ కంట్రోలర్ శ్రీ బి. హెచ్. వారాయణమూర్తి వందన అర్పించారు.

దినఫలం

13-2-1965 శనివారం

[శ. సం 1886 మాఘమాసం 24]

మేషం :

(అశ్వి. భర, కృ 1పా)

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఇది వరకటికంటే ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉన్నా, భారీ యుత్పన్న చేసే వ్యాపారాల్లో లాంచన పడకం అగును. విశేష రాశిచక్రాల్లో పాల్గొంటారు. అశ్వినీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం :

(కృ. 2, 3, 4పా. రోహ, మృ. 1 2పా)

వృత్తి వ్యాపారాల్లో ఇతరులను విశ్వసించి వ్యవహరించడం వలన ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. బంధువుల వ్యవహారాల్లో మీరు అవసరమైన శ్రమకు గురి కాగలరు మూలా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం :

(మృ 3, 4పా, ఆర్ద్ర, పున 1, 2, 3పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో ఉత్సాహకరమైన సంఘటనలు జరుగుతాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా ఉండడం మంచిది.

కర్కాటకం :

(పున 4పా. పుష్య, ఆశ్లే 4)

ఈ దినం కూడా బాగా ఉంటుంది. ఆశించడానికి అవకాశం లేదు. వృత్తి వ్యాపారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఇబ్బంది రావచ్చును. ఉద్యోగంలో మీరు చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1పా)

ఈ దినం అన్ని విధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహనముతో కూడిన వ్యవహారాలు కూడా లాభకరమే మారవలసి ఉన్నాయి. వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి చేయడానికి అనుకూలమైన సమయం. మఘ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగావ్యవహరించడం అవసరం.

కన్య :

(ఉత్తర 2,3,4 పా. హస్త, చిత్త 1,2 పా)

మీరు స్వంతంగా చేసే వ్యాపారంకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో మీరు ఇవివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా సాగి వెరుతాయి. ఉత్తరా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

తుల :

(చిత్త 3,4 పా, స్వాతి, విశా 1,2,3 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగానే ఉంటాయి. గాని మీరు ఊహించినట్లుగా ఆశక పోవచ్చును. పారిశ్రామిక వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. డబ్బు పంబంధించిన వాగ్దానాలు చేయడం మంచిది కాదు. విశాఖ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృశ్చికం :

(విశా 4 పా, అనూ, జ్యే)

వృత్తి వ్యాపారాల్లో ఏ పన్నావ చేయడం కంటే పూర్తుచేయడమే ఉత్తమమనే పరిస్థితి నిర్మాణమవుతుంది. వ్యాపారంలో పాటివారితో వేదాభిప్రాయాలు రావచ్చును. ప్రయాణాల్లో ప్రయోజనం అంతగా ఉండదు. జ్యేష్ఠ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

ధనుస్సు :

(మూల, పూర్వా, ఉత్తర 1 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సామాన్యంగా జరిగిపోతాయి. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. బంధువుల వ్యవహారాల్లో మీరు అవసరమైన శ్రమకు గురి కాగలరు మూలా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం :

(ఉత్త 2,3 4 పా, శ్రవ, ధని 1,2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీరు సామాన్యమైన వ్యవహారాలకు కూడా ఎంతో ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రయోజనకరమైన వార్తలను వింటారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా ఉండడం మంచిది.

కుంభం :

(ధని 3,4 పా, శత, పూభా 1,2,3 పా)

ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు మాత్రం ఇంకా సానుకూలం కాక పోవచ్చును. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. విలువ వస్తువులు కొంటారు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మీనం :

(పూభా 4 పా, ఉత్త, రేవ)

ఈ దినం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మామూలుగా జరిగిపోతాయి. విశేషమైన ప్రయోజనాన్ని ఆశించడానికి అవకాశం లేదు. కుటుంబ కార్యక్రమాలు బాగా ఉంటాయి. విలువ వస్తువులు కొంటారు. రేవతి నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

—మహేష్

లేఖలు

ఆంధ్రప్రదేశ్‌లో హిందీ

ఆర్యా,

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి హిందీయేతరప్రజలపై హిందీ బలవంతంగా రుద్దబడుతున్నట్లు చెబుతున్న మాటలు తనకు బాధ కలిగించినవని, మనది ప్రజాస్వామ్య దేశమని కేంద్రం, రాష్ట్రాల మధ్య పరస్పర సంప్రదింపుల ప్రాతిపదికపై ఈ దేశం పాలింపబడుతున్నదని. ఈ పద్ధతిలో ఎవరిపైనా దేనినీ బలవంతంగా రుద్దటానికి అవకాశం లేదని అన్నారు. కాని అవగాహనలో లోపాన్నంగా వుంది. జరిగే క్రియ జరుగుతునే వుంది. హామీలు హామీలుగానే ఉన్నాయి. ఉపాధ్యాయులకు పనుపు మొదటి పాఠం చదువుతున్న విద్యార్థి (1) మాతృ భాష, అయిన తెలుగు భాషను (2) ఇంగ్లీషును (3) హిందీని నేర్చుకుంటున్నారు. హిందీ ఇటీవల కొన్ని సంవత్సరాలముందు ప్రవేశపెట్టబడి దాని స్థానాయి ఎంతవరకు వెళ్లిందంటే యస్. యస్. యల్. సి. పరీక్షలో మీ తా నుత్తీర్ణులైన మంచి మార్కులు వచ్చినా హిందీలో నూటికి పదిహేనుకంటే తక్కువ వస్తే ఆ విద్యార్థి ఫలితం నున్నాయి. అనగా సిలబస్‌లు పెరిగి విద్యార్థి తెలుగు, ఇంగ్లీషు భాషలు నేర్చుకొని పరీక్షలో కృతార్థుడు అవటం కష్టంగా ఉండంటే ఈ హిందీ కొరకరాని కొయ్యగా తయారై విద్యార్థుల పాలిట యమదూత అయింది. దీని మూలాన ఎంత మంది పరీక్షలు తప్పుతున్నారో! విద్యార్థుల తల్లిదండ్రులు చదివించలేక ఎంత కష్టపడుతున్నారో లెఖ్ఖలేదు. తెలుగు దేశంలో పుట్టిన బిడ్డకు ఈ హిందీ నేర్చుకుంటే ఉద్ధరించేదేమిటి? హిందీ భాషా వాడకం దారులు మన తెలుగువి నేర్చుకుంటున్నారా? లేక తమికంను నేర్చుకుంటున్నారా? ఈ హిందీ గొడవను తెచ్చి పెట్టింది హిందీ భాషోన్మాదులు తప్ప మరేం గాదు.

కిందట ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నట్లుగా హిందీని హిందీ యేతర ప్రజలపై బలవంతంగా రుద్దటం లేదని అభయం ఇచ్చినప్పుడు అది అచరణలో కనిపించేట్లు చేసి హిందీయేతరుల భయాలను పోగొట్టటం వారి విధి. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో స్కూళ్లలో హిందీ "నిర్బంధం"గా బోధించబడుతున్న ప్రభుత్వం అవుదల చేసి హిందీతో మార్కులు రాకపోయినా విద్యార్థులు పరీక్షతప్పకుండా చెయ్యాలి. హిందీని ప్రత్యేక భాషగా చేసి కావాలంటే నేర్చుకు నేర్చుకు ప్రభుత్వం ఉత్తర్వు చెయ్యాలి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కాని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కాని వారి ప్రమోషన్లకు హిందీ నేర్చుకోటం అనే నిర్బంధం విధించకూడదు. అధికార భాషగా హిందీ వచ్చినా మా భాషగా ఇంగ్లీషును నిర్బంధించటం ప్రజలు, ప్రభుత్వం వాడుకొనే మరుపాయం శాశ్వతంగా కలిగించాలి. కాం నిర్ణయం అంటూ ఈ విషయంలో ఉండకూడదు.

(బండరు) —యల్. యస్. యస్. శర్మ.

* * *

చేనేత పరిశ్రమ రిబేట్ పద్ధతి

ఆర్యా,

చేనేత పరిశ్రమకు సహాయము చేయువారి నన ఉద్దేశ్యముతో ప్రభుత్వం 'రిబేటు' పద్ధతి ప్రవేశపెట్టినది. ఇందులకు చేనేత సహకార సంఘములతో అమ్మకాన్నిచ్చి రూపాయకు 0—05 పైసల వంతున "రిబేటు" ఎనంగ ఎలిసిని నిర్మయము. ఈ జిల్లాలో 85 సహకార చేనేత సంఘములున్నవి. జిల్లాడిస్ట్రిబ్యూటింగ్ స్టోరు రిబేటు మొత్తము, సొసైటీలకు వాటి లెక్కలు తనిఖీచేసిన మీదట కాంట్రాక్టు చేయబడుతున్నారు. . మల్లగుల్ల పోటీనుంచి కొంతవరకైన చేనేతగుడ్డను, శేష చేనేత పరిశ్రమను రిబేటుద్వారా రక్షించుటకు వీలవుతుందని ప్రభుత్వ అభిప్రాయము. అన్ని సక్రమముగా జరిగితే ఇదొక సహాయకారి అన్న జరుగుటలేదు.

ప్రభుత్వ డిపార్టుమెంటులో ఉండు అశ్రద్ధ, అవినీతి, జాప్యాలవల్ల రిబేటు సక్రమముగ, సకాలములో సొసైటీలకు ముట్టక సొసైటీ ప్రెసిడెంట్లు చాలా అగచాట్లు పడుచున్నారు. ఈ సొసైటీలు దివాలకుగాను, దీవలే నమవడుచున్నవి కదా! కాన 'రిబేటు' అనే ఆర్థిక సహాయము సకాలములో రెండు లేక మూడు నెలలకొక పర్యాయము శాంక్షను అయిలే, చేనేత సొసైటీలకు కొంత సహాయము లభించును. రిబేటు ఆలస్యము లేకుండా ఇవ్వడములేదు; ఇవ్వలసినది అంతా ఒక పర్యాయమే ఇవ్వడములేదు. వలుకుబడిగల వారికి ఒక విధానము ఇతర సాధారణ దీన సొసైటీలకు ఇంకొక విధానము అధికార్లు అవలంబించుచున్నారు. సహకారశాఖలో ఆలస్యములు జరుగుట, అధ్వానా అవస్థములు కలుగుట పరిపాటి అయిపోయినది. తమ మేలుకొరకు కలిసి పెట్టుకొన్న సహకార సంఘములను సక్రమముగా నడుపుటకు పాధ్యము కాకపోవటానికి డిపార్టుమెంటువారి జాప్యముల

సుబ్రహ్మణ్యం రాజీనామాపై కేంద్ర మంత్రిమండలి అవసర సమావేశం

దక్షిణాదిన ఉద్రిక్తత తగ్గేవరకూ ప్రతిరోజు సమావేశం కావాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: దక్షిణాదిన జరుగుతున్న హిందీ వ్యతిరేక ఆందోళనవల్ల ఉత్పన్నమయిన పరిస్థితులను చర్చించేటందుకు నేడు కేంద్ర మంత్రివర్గమిక్కడ అత్యవసరంగా సమావేశమైంది.

బహుశా పరిస్థితులు సద్దుకునేవరకూ కేంద్ర మంత్రి వర్గం రోజూ సమావేశం కావచ్చునని తెలుస్తోంది.

గతరాత్రి భాషావిధానంవల్ల తనకు కలిగిన అభిప్రాయ భేదాన్ని పురస్కరించుకుని పదవికి రాజీనామా యిచ్చిన కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం యీ సమావేశానికి హాజరుకాలేదు.

సమాచారశాఖామంత్రిణి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ, యీ సమావేశానికి కొంతసేపు హాజరై ఆటుతర్వాత అలానే మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

బహుశా ఆమె మద్రాసులో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకునేందుకే వెళ్లారని భావిస్తున్నారు.

ఈ అత్యవసర మంత్రివర్గ సమావేశానికి హాజరుకావడానికి ముందుగా శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలుసుకుని ఆయనతో మాట్లాడారు.

ఈ మధ్యాహ్న సమయంవరకు ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ సుబ్రహ్మణ్యాలు కలుసుకోనలేదు.

కాని కొంతమంది కేంద్ర మంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యాన్ని వారియింటిలో కలుసుకున్నారు. వీరిలో శ్రీ వై. బి. చవాన్, శ్రీ మహావీర్‌త్యాగి వున్నారు.

ఇవాళ జరిగిన సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం రాజీనామా ముఖ్యంగా చర్చనీయాంశమైనట్లు తెలుస్తోంది.

కేంద్రమంత్రి శ్రీ డి. సంజీవయ్య కూడా నేడు మద్రాసు వెళ్లారు. ఆయన కేరళ వెళ్తున్నారు.

"హిందీవ్యతిరేకతకు మరొక తార్కాణం"

ఇద్దరు కేంద్ర మంత్రుల రాజీనామాపై అన్నాదురై వ్యాఖ్య

మద్రాసు, ఫిబ్రవరి 12: హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టడానికి తమిళనాడులో ఎంతో వ్యతిరేకత ఉన్నదనడానికి, కేంద్ర మంత్రులు శ్రీ యుతులు సి. సుబ్రహ్మణ్యం, ఒ. వి. అళగేశన్‌ల రాజీనామాలు మరొక తార్కాణమని ద్రావిడమున్నేట్ర కజగం నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడిక్కడ అన్నారు.

మహత్తరమైన ఆశయం పరిరక్షణకు ఇద్దరు తమిళ మంత్రులు తీసుకొన్న సాహసోపేతమైన చర్యను ఆందరూ అభినందించవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

తమిళనాడుకు చెందిన ఇతరులు కూడా అదే మార్గాన్ని అనుసరించగలరని తాను ఆశిస్తున్నానని, తీయటి కబుర్లకు, తప్పుడు వాగ్దానాలకు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అళగేశన్ లొంగి పోరని భావిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ అన్నాదురై ఇంకా ఇలా చెప్పారు. ప్రధాన మంత్రి రేడియో ప్రసంగం ముగిసిన తర్వాత శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అళగేశన్ తమ రాజీనామా పత్రాలను వంపినట్లు తెలియవచ్చింది. ప్రధాని ప్రసంగంపై ఈ చర్య నిజంగా సరి అయిన వ్యాఖ్య.

—:o:—

దక్షిణాది భాషల విస్తరణకై సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 11: అమాత్రభాషగాలేనివారికి తమిళ తెనుగు భాషలను ఉచితంగా నేర్పి దక్షిణాది భాషలకు ప్రచారం, ప్రాచుర్యం సంపాదించేటందుకు ఇక్కడ నిర్వుడ్డ అంతర్ భాషా సంఘం వారు నిర్ణయించారు. శ్రీ రాజాజీ ఈ సంఘానికి ముఖ్య పోషకునిగా ఉంటామన్నారు.

మొదట ఈ భాషలైన తర్వాత ఇతర భాషల ప్రాచుర్యానికి కూడా ఆలాగే చేస్తారు. ఇంకా ఈ సంఘ పోషకులలో శ్రీ కె. చంద్రశేఖర్ (ఆడిటర్) ప్రొఫెసర్ ఏకాంబరం శ్రీ జెమినిగణేశ్, మున్నగువారున్నారు.

—:o:—

తిరువేంద్రంలో హిందీ వ్యతిరేక ఆందోళన

తిరువేంద్రం, ఫిబ్రవరి 12: కేరళ రాజధానిలోని నాలుగు కళాశాలల విద్యార్థులు నేడు దక్షిణాది రాష్ట్రాలపై హిందీని విధించడానికి' నిరసనగా తరగతులకు హాజరుకాలేదు.

వారు హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ పురవీధులగుండా వూరేగింపు జరిపారు. నల్ల జెండాలను, బ్యాడ్జీలను వారు ధరించారు.

పోడీ ఆరేబియా రాజు ఫైజల్, మక్కా యాత్రకుపోతూ, ఇటీవల జిద్దాకు వచ్చినప్పటి చిత్రం. తలకు టోపీగాని తదితరమైన అచ్ఛాదన ఏదీ లేకుండా ముస్లిం యాత్రికునికి అర్హమైన తెల్లని దుస్తులను ధరించిన శ్రీ ఫైజల్‌ను యిందులో చూడవచ్చు. (యు. పి. ఐ.)

పొల్లాచీలో సైన్యం కాల్పులు: పదిమంది మరణం

కోయంబత్తూరు, ఫిబ్రవరి 12: కోయంబత్తూరుకు 30 మైళ్ల దూరంలోవున్న పొల్లాచిలో అల్లరి మూకపై పోలీసులు, సైనికులు కూడా నేటి మధ్యాహ్నం జరిపిన కాల్పుల ఫలితంగా కనీసం పదిమంది మరణించి వుంటారని భావిస్తున్నట్లు ఇక్కడకు వార్తలు అందాయి.

కోయంబత్తూరు జిల్లాలో ఈరోడ్ సమీపంలోని ప్రముఖ చేనేత కేంద్రమైన చెన్నిమలైలో కూడా జనంపై పోలీసులు నేడు కాల్పులు జరిపారు. పోలీసులు మొత్తం 66 రౌండ్లను కాల్చారని, ఒక వ్యక్తి మరణించడం, మరొక వ్యక్తి గాయపడడం జరిగినదని ఇక్కడ లభించిన సమాచారం వల్ల తెలియవచ్చింది.

జిల్లా కలెక్టర్, పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పొల్లాచీకి బయల్దేరి వెళ్ళారు.

పొల్లాచీలో పరిస్థితి అదుపులోనికి రాకపోవడంతో సైనికులుకూడా నేటి మధ్యాహ్నం కాల్పులు జరిపారని అధికార వర్గాల వారు వెల్లడించారు.

హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా మద్రాసు రాష్ట్రంలో సైన్యం కాల్పులకు దిగడం ఇదే మొదటి సారి.

తిరుపూర్‌లో పెద్ద ఎత్తున దౌర్జన్య చర్యలు సంభవించడంతో సైన్యం మొన్న పదవతేదీ రాత్రి ఆ ప్రాంతానికి చేరుకున్నది.

మాస్కో, ఫిబ్రవరి 11—సోదర సోషలిస్టు దేశమైన ఉత్తర వియత్నామ్‌భారతదేశ విషయంలో రష్యా నిర్లక్ష్య వైఖరిని అవలంబించి జాలదనీ, దురాక్రమణకు గురిఅయ్యే పక్షంలో అన్ని విధాలా ఆండగా నిలువగలమని సోవియట్ ప్రధాని ఆమెరికాకు హెచ్చరిక చేశారు.

మహాత్ముడి విగ్రహం తస్కరణ

ఉదకమండలం, ఫిబ్రవరి 12: ఉదకమండలంలోని "బేరింగ్‌క్రాస్" కూడలిలో ప్రతిష్ఠించబడిన మహాత్మా గాంధి విగ్రహం నిన్న మాయమయింది!

హిందీ వ్యతిరేక ప్రదర్శనలు కొనసాగిస్తున్న విద్యార్థులను పోలీసులు ప్రశ్నించగా ఆ విషయం తమకేమీ తెలియదనీ, తమకు తెలియని దుండగీండ్రెవరో ఆ విగ్రహాన్ని దొంగిలించి వుంటారని విద్యార్థులు చెప్పారు.

పార్లమెంటు బడ్జెటు సమావేశాలు

ఫిబ్రవరి 17 న ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: ఈనెల 17 న ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో సుమారుగా 20 బిల్లులు ప్రవేశపెడతారు.

ఈ సమావేశాలలో అధికభాగం ఆర్థిక వ్యవహారాలపైనే చర్చ జరుగుతుంది కాబట్టి, వీటిలో కొన్ని బిల్లులనే చర్చకు తీసుకొంటారని తెలుస్తోంది.

సాధారణ బడ్జెటు, రైల్వే బడ్జెటులను ఈ సమావేశంలో ప్రవేశపెట్టటం, వాటిపై చర్చ జరిపి ఆమోదించటమేగాక పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగానికి అభివందన తీర్మానంపై చర్చ, కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషను సమర్పించిన 13, 14 నివేదికలపై చర్చ, వెనుకబడిన తరగతుల సంఘం సమర్పించిన నివేదికపై చర్చ, ఈ సమావేశంలో జరుగుతాయి.

కంపెనీచట్టం రెండవ సవరణ బిల్లుతో సహా అనేక బిల్లులు యిప్పటికే చర్చింపబడవలసి వున్నవి.

ఈ సమావేశంలో చర్చింపబడే బిల్లులలో, బోనసు బిల్లు, అత్యవసర వస్తువుల బిల్లు, కంట్రోలర్, ఆడిటర్ జనరల్ అధికారుల బాధ్యతల బిల్లు మొదలయినవి వున్నాయి

బోనస్ కమిషన్ సిఫార్సుల ననుసరించి బోనస్ యివ్వాలని బోనస్ బిల్లు కోరుతున్నది. ఈ విషయమై యజమానులు ఉద్యోగులు ఒక ఒప్పందానికి రాలేదు. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య కృషిజరిపినప్పటికీ యీ రెండు వర్గాల మధ్య ఒప్పందం కుదరలేదు.

—:o:—

25 మణుగుల వెండి కడ్డీలు వశం

లక్నో, ఫిబ్రవరి 11: వారణాశి, జాన్‌పూరు నగరాలలో బంగారు వ్యాపారంచేస్తున్న ఒక వర్తకుడి భవనాలలో 25 మణుగుల బరువుగల వెండి కడ్డీలు, బంగారు నగలు కొన్ని దొంగ హుండీలు రాబడినన్ను అధికారులు పట్టుకొన్నట్లు అధికారపూర్వకంగా తెలుస్తోంది. వెండి, బంగారు నగల విలువ 8 లక్షలకుపైగా వుంటుంది.

ఈ అధికారులు ఒక ఇనుప పెట్టెను పగులగొట్టి మరి నాలుగింటికి సీళ్ళు వేశారు. ఆతడి భవనాలలో భూగర్భంలో దాచిపుంచబడినవని అనుమానింపబడుతున్న నగలకోసం అధికారులు యింకా అన్వేషణ సాగిస్తూనే వున్నారు.

జాన్‌పూరు, వారణాశి నగరాలలో ఒకే సమయంలో యీ దాడులు నిర్వహించారు.

కలకత్తా, ఫిబ్రవరి 12: డండం విమానాశ్రయం యీ ఉదయం మంచులో పూర్తిగా కప్పబడిపోయి వుండటంచేత, బెంగాల్, అస్సాం, మణిపూరు, బీహార్, బొంబాయిలకు వెళ్ళవలసిన విమానాలు రెండు గంటలపాటు ఆలస్యమైనవి.

మద్రాసు అల్లర్లకు నిరసనగా

ఆచార్య వినోబాభావే ప్రాయోపవేశం

హిందీ సహభాషగా మాత్రమే రూపొందిందని ఇంగ్లీషును తొలగించలేదని ప్రకటన

పవార్ ఆశ్రమం (వార్ధా), ఫిబ్రవరి 12: భాషా సమస్యపై మద్రాసు రాష్ట్రంలో జరుగుతున్న హింసా చర్యలకు నిరసనగా ఆచార్య వినోబాభావే నేడు నిరశనవ్రతాన్ని ప్రారంభించారు.

ఈ నిరశనవ్రతం నిరవధికంగా జరుగుతుంది. పవార్‌నదీతీరంలో జరుగుతున్న సర్వోదయ మేలాలో ఆచార్యభావే నేడీ విషయాన్ని ప్రకటించారు.

మేలాకు హాజరైనవారిని ఉద్దేశించి ప్రసంగించి ఆశ్రమానికి తిరిగి వచ్చిన అనంతరం మందును తీసుకొనడానికి వినోబాజీ నిరాకరించారు.

ఇకనుంచి మంచినీటిని మాత్రమే తీసుకొనగలనని ఆయన చెప్పారు.

కొంది మాసాలుగా ఆచార్యభావే ఆరోగ్యం సరిగావుండడంలేదు. ఆయన పూర్తి విశ్రాంతిని తీసుకొనాలని, మందులను పుచ్చుకొనాలని వైద్యులు సలహా యిచ్చారు.

సర్వోదయ మేలాలో ఆచార్యభావే ప్రసంగిస్తూ హిందీకి వ్యతిరేకంగా తమిళనాడులోనూ, ఇతర రాష్ట్రాలలోను ఇటీవల జరిగిన హింసాపూరితమైన సంఘటనలు తనకెంతో బాధను కలిగించాయని అన్నారు.

భారత ప్రభుత్వ విధానం విషయంలో పూర్తిగా అపోహపడడంవల్లనే ఈ ఆందోళన జరుగుతున్నదని, హిందీని విధించడంగాని, ఇంగ్లీషును తొలగించడంగాని సంభవించలేదని హిందీ "సహభాష"గా మాత్రమే రూపొందినదని ఆయన వివరించారు.

ప్రభుత్వ విధానం పలితంగా ప్రభుత్వోద్యోగాలను సంపాదించుకొనడానికి ఎలాంటి ఆవరోధం వుండదని, అలాగే ప్రాంతీయభాషలకు కూడా ఏవిధమైన ప్రమాదం లేదని ఆయన అన్నారు.

స్వర్గీయ ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను ప్రస్తుతం అమలుపరచడం జరిగినదని ఆయన చెప్పారు.

ఇంగ్లీషును తొలగించే సమస్యను హిందీ భాషేతర ప్రాంతాల ప్రజలకే వదలివేశారని, ఇంక ప్రజలు కోరే ఇతర హామీ లేమిటని ఆయన అడిగారు.

తమిళనాడులో జరుగుతున్న సంఘటనల్నింటికి బాధ్యత విద్యార్థులదేనని తాను ఆరోపించజాలనని, కాని ప్రస్తుత వాతావరణం హింసాచర్యలతో కలుషితమైనదని, హింసాచర్యలు ఏదో ఒక రూపంలో జరుగుతున్నవని ఆయన అన్నారు.

తనకు అన్నిభాషలపట్ల అభిమానం వున్నదని, ఫ్రెంచి, జర్మన్, జాపనీస్ భాషలకు తోడు అన్ని భారతీయ భాషలను తాను అధ్యయనం చేశానని ఆయన చెప్పారు.

హిందీభాషా ప్రాంతాలవారు ఒక దక్షిణాది భాషను నేర్చుకొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కారుణ్య సందేశాన్ని యిచ్చిన తులసీదాస్, కబీర్‌ల భాష హిందీయేనని, ఆందువల్ల కారుణ్యంద్వారానే హిందీభాషను ప్రచారం చేయాలని ఆయన చెప్పారు.

తాను నిరశనవ్రతాలను గత 17 సంవత్సరాలుగా వ్యతిరేకిస్తూ వస్తున్నానని, కాని "అంతరాత్మ ప్రబోధంతో" ప్రస్తుతం నిరశనవ్రతాన్ని చేబట్టానని ఆయన తెలిపారు.

ప్రధాని ప్రసంగంపట్ల రాజాజీ అసంతృప్తి

మద్రాసు, ఫిబ్రవరి 12: ప్రధానమంత్రి గతరాత్రి చేసిన రేడియో ప్రసంగం తనకెంతో నిరుత్సాహాన్ని కల్గించినదని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడిక్కడ చెప్పారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఒ. వి. అళగేశన్‌లు రాజీనామా చేయడం ముదావహమని, అయితే రాజ్యాంగంలోని 17 వ అధికరణను రద్దుచేసి 1947 లో భారత్‌లో అధికారభాషగావున్నదానిని పునరుద్ధరించాలన్న సమస్యపై వారు రాజీనామాచేస్తే ఇంకా బావుండేదని ఆయన అన్నారు.

—:o:—

హిందీ రచయితలకు సహకార సంఘం

హైదరాబాదుగోష్ఠి నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్‌లో హిందీ రచయితల సహకార సంఘం నెలకొల్పి, వారి రచనలు, అనువాదాలు ప్రచురింపజేయడానికి నిన్న హిందీ రచయితల సమావేశంలో తీర్మానించారు.

18వతేదీరాత్రి జరిగిన సమావేశానికి శ్రీ ఎల్. ఎన్. గుప్త అధ్యక్షత వహించారు. సహకార సంఘ నిబంధనావళి చిత్తు ప్రతిని రూపొందించారు. దానికి ఈ క్రింది వారు గల ఒక కార్యవర్గాన్ని ఏర్పరచారు. అధ్యక్షుడు— శ్రీ రమేశ్ చౌదరి, కార్యదర్శి— పండిత శ్రీరామశర్మ, గౌరవ కోశాధికారి — శ్రీ ఎల్. ఎన్. గుప్త, కార్యవర్గ సభ్యులు— శ్రీయుతులు ఎ. హనుమచ్ఛాస్త్రి, బాలశౌరిరెడ్డి, సుందర రెడ్డి, బైరాగి, కామాక్షీరావు, రాజా శివగిరి రావు, భీమసేన్ నిర్మల్, రేణు, శ్రీమతి హేమలతా ఆంజనేయులు.

ఈ సహకార సంఘానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రు 500 విరాళం మంజూరు చేసింది. ఈ సహకార సంఘమే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ హిందీ రచనల సందర్భంలో సలహా సంఘంగా మూడేళ్లపాటు ఉండగలదు.

దాజనీతి, సాహిత్యం సన్నిహిత సంబంధం కలవనీ, అందరూ కలసి పని చెయ్యాలని శ్రీ గంగాశరణ్ సిన్హా చెప్పారు. పద్మభావ్ రచనలు శ్రీ గంగాశరణ్, శ్రీ రేణు చదివారు. శ్రీ చిత్రాపూరి కావ్య ఖండాల నుంచి కొన్ని వినిపించారు. శ్రీ గుప్త, ఇవ సంవత్సరవసరాలలో, ఇతర ప్రాంతీయ సాహిత్య అకాడమీలు గూడా హిందీ రచయితలను సంఘటిత పరచటంలో బాగా వ్యవహరించాలని అన్నారు.

హిందీ రచయితల సమావేశాన్ని అల్లాబాద్‌కు శ్రీ బాలకృష్ణరావు ఆహ్వానించారు.

శ్రీ హనుమచ్ఛాస్త్రి అభివందనములు తెల్పడంతో మూడు రోజుల గోష్ఠి ముగిసింది.

"పంచిక" శ్రీ గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

ఉపాధ్యాయుని ఆత్మాహుతి

హిందీకి వ్యతిరేకంగా

మద్రాసు, ఫిబ్రవరి 12: కేంద్రం అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ, తిరుచ్చి జిల్లా అయ్యంపాలయం గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వీరప్పన్ నిన్న ఆత్మాహుతి కావించుకున్నట్లు ఇక్కడకు తెలియవచ్చింది.

దీనితో మద్రాసు రాష్ట్రంలో ఇప్పటికి నలుగురు హిందీకి వ్యతిరేకంగా ఆత్మాహుతి చేసుకున్నారు.

కోయంబత్తూరుకు సమీపంలోని రంగసముద్రం గ్రామంలో 40 సంవత్సరాల వైతు ఒకరు హిందీకి వ్యతిరేకంగా ఆత్మాహుతి కావించుకొనడానికి ప్రయత్నించాడు. అతడు మీద పెట్రోలు పోసుకొని నిప్పంటించుకున్నాడు. ఒడలంతా కాలిపోయిన ఆ రైతును నత్యమంగళం ఆసుపత్రిలో చేర్చారు. అతడి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

—:o:—

సభలు-సమావేశాలు

1964—65 సంవత్సరం ఆంధ్ర విశ్వవిద్యాలయ అంతర్‌కళాశాల టోర్నమెంట్లు ఈ వర్షాయం గుంటూరులో ఫిబ్రవరి 12 నుండి 21 వరకు జరుగుతాయి.

పుదుచ్చేరిలో అల్లర్లు సైనికబలాల రాక

గూండాలచే అరవిందాశ్రమానికి నిప్పు

పుదుచ్చేరి, ఫిబ్రవరి 12: పరిస్థితులు తెలుజారిపోతున్నా యనుకుంటున్న తరుణంలో గత అర్ధరాత్రి తర్వాత పుదుచ్చేరిలో సైనికులు ప్రవేశించాయి. అంతకుపూర్వం పోలీసులు రైల్వేస్టేషన్‌తోసహా మూడుచోట్ల పరిస్థితులను అదుపుచేయడానికి కాల్పులు చేశారు. తత్ఫలితంగా నలుగురు మరణించారు. వారిలో యిద్దరు రిక్షావాళ్లు. ఇద్దరు పళ్లివారు వున్నారని తెలుస్తోంది.

పాండిచ్చేరి రైల్వేస్టేషను పూర్తిగా దగ్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి.

పోస్టాఫీసులు, కార్యాలయాలు తగలెట్టడానికి గుంపులు ప్రయత్నాలు చేశారు. అరవిందాశ్రమాన్ని, దాని అనుబంధ సంస్థలను గుంపులు ఎదుర్కొన్నారు. ఆశ్రమంలోని పోస్టాఫీసు, డిస్పెన్సరీ మరొక గ్రహానికి నిప్పు పెట్టారు. 12 మంది పోలీసులకు గాయాలు తగిలాయి. నగరంలో పూర్తి హర్తాళ్ జరిగింది. విల్లుపురానికి పుదుచ్చేరికి రైళ్లు బంద్ అయ్యాయి. గుంపులు తంతి పోకర్యాలకు నిప్పంటించారు. అదుపు చేయడానికి అదనపు బలాలు రప్పించారు మిలటరీ గస్తీ ఏర్పాటు చేశారు

పరిస్థితిని అదుపులో పెట్టడానికి పోలీసు బలగం చాలదని పుదుచ్చేరి ప్రభుత్వం అభిప్రాయపడింది.

పుదుచ్చేరి రైల్వే స్టేషన్‌లో ఉన్న ఒక రైలుకు లోకోపైడ్‌కు హిందీ వ్యతిరేకులు నిప్పు నిప్పంటించారు. జనం స్టేషన్‌పై రాళ్ళు, గాజు తలుపులను, విద్యుద్దీపాలను బద్దలు కొట్టారు.

పట్టణానికి మూడు మైళ్ల దూరంలోనే ప్రదర్శకులు మొదట రైలును నిలిపివేసి దానికి అపారనష్టం కలిగించారు.

రైల్వేస్టేషన్ అంతా అంధకారబంధురంగా ఉంది. విల్లుపురానికి రైళ్లను రద్దు చేశారు.

లోకోషెడ్‌లో మంటలను ఆర్పడానికి వచ్చిన రెండు అగ్నిమాపక యంత్రాలను కూడా జనం విధ్వంసం చేశారు. అగ్నిమాపక దళం సభ్యులకు కొందరికి ఈ సందర్భంలో గాయాలు తగిలినవి.

ఒకటి రెండు గ్రహాలకు, ఒక దుకాణానికి కూడా ప్రజలు నిప్పంటించారు. పట్టణంలోని అన్ని దుకాణాలను మూసివేశారు. పరిస్థితి మహోగ్రరూపంగా ఉన్నది.

ఇక్కడ ఏర్పాటైన పంచవర్ష ప్రదర్శనాన్ని రద్దు చేశారు.

అరవిందాశ్రమంపై దాడి చేసిన గుంపులు చాలా పథకం వేసుకుని ముందుగానే తయారై వచ్చారని కార్యదర్శి శ్రీ నీలకంఠగుప్తా చెప్పారు. అందరూ ధ్యానంలో ఉన్నప్పుడు వచ్చారని గుంపులు పోస్టాఫీసును పూర్తిగా ధ్వంసం చేశారని, అశ్రమం ఆస్తి బాగా నష్టమైందని ఆయన అన్నారు. మాతా గ్రహంలోని అద్దాలపై గూడా రాళ్ళు రువ్వారని తెలుస్తోంది.

నిత్యావసర వస్తువులపై పన్నులు పెంచరాదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: సామాన్యమావుపునికి నిత్యావసరమైన వస్తువులపై ఇంకా ఎంతమాత్రం ప్రత్యేక పన్నులుకాని, పరోక్షపు పన్నులుకాని పెంచవదని ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ (మితవాద) విజ్ఞప్తి చేసింది.

ఆహారపదార్థాలు, బట్టలు, చక్కెర, వంటనూనెలు మున్నగువాటి ప్రస్తుత ధరలను తగ్గించాలని కూడా కోరుతున్నట్టు కమ్యూనిస్టు పార్టి ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రికి సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తిచేసింది.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే, ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు, సెక్రటేరియట్ సభ్యులు శ్రీ యోగేంద్రశర్మ, శ్రీ లచేమ్‌చంద్రలు ఈ వినతిపత్రం సమర్పించారు.

గుత్తపెట్టుబడిదారులపై ప్రత్యక్షపన్నుల ద్వారాను, ఎక్కువ లాభకరమైన వినిమయ పరిశ్రమల రంగాలకు ప్రభుత్వరంగాన్ని విస్తరింపచేయడంద్వారాను నాల్గవ ప్రణాళికకు వనరులు సేకరించాలని ఈ వినతిపత్రంలో సూచించబడింది.

బ్యాంకులు, ఎగుమతి—దిగుమతి వాణిజ్యాన్ని, ఆహారధాన్యాల టోకు వాణిజ్యాన్ని జాతీయం చేయాలని, కొన్ని పథకాలలో దుబారా తగ్గించాలని కూడా సూచించబడింది.

—:o:—

కేంద్ర వరదల నిరోధక మండలి నేడే సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఫిబ్రవరి 13 న ఇక్కడ జరిగే కేంద్ర వరద నిరోధక మండలి దర్బారులో గత సెప్టెంబర్ నెలలో వరదల నిరోధంపై మంత్రులస్థాయి కమిటీవారు సమర్పించిన నివేదిక పర్యవసానాంశం కాగలదని తెలుస్తోంది.

కేంద్ర విద్యుచ్ఛక్తి నీటిపారుదలమంత్రి శ్రీ కె. ఎల్. రావు దీనికి అధ్యక్షత వహిస్తారు.

1964లో వరదలు చేసిన నష్టాలు, వరద నిరోధక మండలి ఇంతవరకు పూర్తి చేసిన పనులు, రాష్ట్రాలకు ఈ సందర్భంలో కేంద్రం చేసిన సాయం, వరదలనుంచి రక్షణ శాఖ కార్యక్రమాలు, ఈ మండలి, సమావేశం చర్చిస్తుంది.

కేరళ ఎన్నికలలో 620 మంది పోటీ

త్రివేంద్రం, ఫిబ్రవరి 12: రాత్రి 8—30 గం.ల వరకూ యిక్కడకు అందిన సమాచారాన్నిబట్టి, మొత్తం పద్నాలుగు రాజకీయపక్షాలకు చెందిన దాదాపు ఆరువందల యిరవై మంది అభ్యర్థులు కేరళ అసెంబ్లీలోని 133 సీట్లకు పోటీ చెయ్యనున్నట్లు తెలుస్తున్నది.

ఉపసంహరించుకున్న అభ్యర్థుల జాబితా యింకా కొన్ని దూరప్రాంతాలనుంచి రావలసి నందున, తుది జాబితా ఒకటి రెండు రోజుల్లో సిద్ధమవుతుంది.

మార్చి నాలుగున జరుగనున్న ఈ ఎన్నికలలో పోటీ లేకుండా ఎన్నికకాగలవారి వివరాలేమీ యింతవరకూ తెలియరాలేదు.

ఎన్నికలలో పాల్గొంటున్నవారిలో నిర్బంధంలోవున్న నంభై మంది అతివాద కమ్యూనిస్టు అభ్యర్థులు, ఇదివరకటి శంకర్ మంత్రివర్గంలోని ఆరుగురు మంత్రులు కూడా వున్నారు.

తమ అభ్యర్థిత్వాన్ని నేడు ఉపసంహరించుకున్నవారిలో, రద్దుకాబడిన శాసనసభలో పుత్తువట్టినించి ఎన్నికైన శ్రీ పి. పి. చెరియన్ కూడా వున్నారు. అప్పు డాయన అదే నియోజకవర్గంనుంచి శ్రీ థామస్ రాజన్ పోటీ చేయనున్నందున తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు.

సిద్ధమైన జాబితా ప్రకారం మొత్తం మూడుచోట్ల మాత్రమే ముఖాముఖి పోటీ ఉన్నట్లు తెలుస్తున్నది. కాలికట్ జిల్లాలోని మంజేరీనియోజకవర్గంలో కాంగ్రెస్,స్వతంత్ర, అభ్యర్థుల మధ్య కన్ననూర్ జిల్లాలో పెరింగలమ్ నియోజకవర్గంలో కాంగ్రెస్, ఎస్. ఎస్. పి. అభ్యర్థుల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది. త్రిచూర్ జిల్లాలోని నట్టికా నియోజకవర్గంలో, ఆ జిల్లాకాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ వి. కె. కుమరన్‌కు, ఫిలిం డైరెక్టర్ శ్రీ రామకరియత్‌కు పోటీ జరుగుతుంది. శ్రీ రామకరియత్‌కు కమ్యూనిస్టులలోని రెండువర్గాలతోసహా అన్ని రాజకీయపక్షాల మద్దతూ ఉన్నది.

అత్తింగాల్ నియోజకవర్గంలోని బహుముఖ పోటీలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్‌కు, నిర్బంధంలోవున్న శాసన సభ్యుడు శ్రీ కె. అనిరుద్దన్‌కూ మధ్య మాత్రమే తీవ్రమైన పోటీ ఉంటుం దనుకుంటున్నారు.

పాత కమ్యూనిస్టు ప్రభుత్వంలో న్యాయశాఖామంత్రిగా పనిచేసిన శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ (మితవాదపక్ష అభ్యర్థి) పోటీచేస్తున్న తెల్లిచెర్రీ నియోజకవర్గంలో ఒక కాంగ్రెస్ అభ్యర్థి, ఒక అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి కూడా పోటీ చేస్తున్నారు.

గుంటూరులో ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్

నాల్గవ ప్రణాళికలో ఏర్పాటు: జిల్లా కలెక్టరు శ్రీనివాసాచారి వివరణ

గుంటూరు, ఫిబ్రవరి 12: గుంటూరులో ఒక ఇంజనీరింగు కళాశాల ఆడపిల్లలకు ఒక పాలిటెక్నిక్ నాలుగవ పంచవర్ష ప్రణాళికాకాలంలో ఏర్పాటు కాగలనీ జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి తాడికొండలో జిల్లా స్కౌట్స్‌గైడ్సు బ్రాంచి కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తూ ప్రకటించారు.

తాడికొండలో ఒక కళాశాల అవసరమని అందుకు ప్రజలు ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

జిల్లా స్కౌట్స్ గైడ్స్ సంఘ కార్యదర్శి శ్రీ జి. పుల్లారావు అధ్యక్షత వహించారు. తాడికొండ సమితి అధ్యక్షులు శ్రీ జి. కనకయ్య స్కౌటు ఉద్యమం ఆశయాలువివరించారు. శ్రీయుతులు ఎస్. వీరయ్య చౌదరి (జిల్లా విద్యాశాఖాధికారి) ఎస్. గోపాలన్,) జాతీయ పొదుపు ఉద్యమ ప్రాంతీయ డైరెక్టరు) సి. హెచ్. కె. సిద్ధాంతి (రాష్ట్ర డిప్యూటీ ఆర్గనైజింగ్ కమిషనర్) ప్రసంగించారు. శ్రీ జి. కనకయ్య వందన సమర్పణ చేశారు.

అంతకు ముందు జిల్లా కలెక్టరు గుంటూరులో రెడ్‌క్రాస్ భవన ఆవరణలో జిల్లా స్కౌట్స్ గైడ్సు కార్యాలయం భవనానికి శంకుస్థాపన చేశారు. శ్రీ జి. పుల్లారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రాజారావు స్కౌట్స్ గైడ్సుసంఘ రాష్ట్ర కార్యదర్శి పి. మృత్యుంజయరావు ప్రసంగించారు.

జిల్లా కలెక్టరు తాడికొండ పంచాయతి సమితి కార్యాలయం భవనానికి కూడా శంకుస్థాపన చేశారు.

శ్రీయుతులు జి. నారాయణరావు (రెవెన్యూ డివిజన్ ఆఫీసర్స్), ఎస్. గోపాలకృష్ణ మూర్తి (జిల్లా పౌర సంబంధాల అధికారి) పి. సీతారామరాజు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) ఎం. శ్రీనివాసరావు (బ్లాక్ అభివృద్ధి అధికారి) ప్రసంగించారు.

—:o:—

లక్నో, ఫిబ్రవరి 10: ఎన్నికలలో అక్రమ పద

లార్డ్స్ సభలో లేబర్ ప్రభుత్వం పరాజయం

అధికార తీర్మానానికి కన్సర్వేటివ్‌ల సవరణ : ప్రభుత్వం రాజీనామా చేయనక్కరలేదట

లండన్, ఫిబ్రవరి 12 :

బ్రిటన్‌లో లేబర్ ప్రభుత్వానికి విన్న ప్రభువుల సభలో ఓటమి తటస్థించింది. అయితే ప్రభుత్వం రాజీనామా చేయాలనే సమస్య లేదు.

నిన్నరాత్రి ప్రభువులసభలో జరిగిన ఓటింగ్‌లో ప్రభుత్వానికి అనుకూలంగా 32 ఓట్లు, ప్రతికూలంగా 82 ఓట్లువచ్చాయి. విశ్వాసతీర్మానం లేదా ఒక పెద్దబిల్లుపై కామన్స్‌సభలో ప్రభుత్వం ఓడిపోతేమాత్రమే రాజీనామా చేయవలసి వుంటుంది.

ఎగువతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఇటీవల తీసుకొన్న నిర్ణయంపట్ల హర్షం వెలిబుచ్చడానికి ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానానికి కన్సర్వేటివ్ ప్రతిపక్షం సవరణ ప్రతిపాదించింది.

ప్రభువుల సభలో కన్సర్వేటివ్‌లకు అత్యధిక సంఖ్యాబలం వున్నందున వారు ఎప్పుడు తలచుకొంటే అప్పుడు ప్రభుత్వాన్ని ఓడించవచ్చును.

పీర్స్ ఎవరయినా ఎగువసభలో కూర్చొనే హక్కు వుంది. వారిలో ఎక్కువమంది కన్సర్వేటివ్‌వర్గానికి చెందినవారు. అందుచేత ఎగువ ((ప్రభువు) సభ రద్దు చేయాలని లేబర్ పార్టీలోని కొంతమంది భావిస్తున్నారు.

—:o:—

17 బస్సుల ధ్వంసం

బెంగుళూరులో

బెంగుళూరు, ఫిబ్రవరి 12 :

హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా పోలీసులు నిన్న మధ్యాహ్నం బెంగుళూరులో 39 మందిని అరెస్టు చేశారు. అల్లరి మూకలు పోలీసులపై రాళ్ళ వర్షాన్ని కురిపించి, దాదాపు ఆరు వేల రూపాయల అస్తి నష్టం కావించారు

టాస్కర్ టవున్‌లో గుమిగూడిన రెండు వేల మంది పాఠశాల విద్యార్థులపై పోలీసులు బాష్పవాయువును ప్రయోగించివెదరగొట్టారు ప్రదర్శకులు 17 ప్రభుత్వ బస్సులను ధ్వంసం చేశారు. దీనితో కంటోన్‌మెంట్ ప్రాంతంలో బస్సు సర్వీసును అధికారులు నిలిపివేశారు.

కళాశాల విద్యార్థులు సచివాలయంముందు జట్లు జట్లుగా నిరాహారదీక్ష చేస్తున్నారు. (స్వ. వి.)

—:o:—

"ఆందోళనను విరమించండి"

విద్యార్థులకు టి. టి. కె విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 12 : హిందీయేతర ప్రాంతాల విద్యార్థుల భాషా ప్రయోజనాలు పరిరక్షింపబడగలవని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గతరాత్రి హామీ నిచ్చారు. ఈ హామీ దృష్ట్యా హిందీ వ్యతిరేక ఆందోళనను విరమించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

ఆకాశవాణి స్థానిక కేంద్రం నుంచి శ్రీ కృష్ణమాచారి ప్రసంగిస్తూ, హిందీ భాషేతర ప్రాంతాల ప్రజలపై హిందీని బలవంతంగా రుద్దగలరని భయపడవలసిన అవసరం లేదని అన్నారు.

యువకులు ఇష్టంలేకపోతే హిందీని నేర్చుకోవలసిన అవసరం లేదని, ధనిపల్ల కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాలను సంపాదించుకోడానికి ఎలాటి అవరోధం వుండదని ఆయన చెప్పారు.

ఇంగ్లీషు భాషా వినియోగాన్ని వివిధరీతుల కొనసాగించగలమన్న నెహ్రూ హామీని అనుసరించగలమని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి తన రేడియో ప్రసంగంలో చేసిన ప్రకటనను శ్రీ కృష్ణమాచారి ప్రస్తావించారు.

హింసాయుత చర్యలవల్ల, దాడుల వల్ల ఆందోళన వల్ల గత 15 రోజులుగా ఎంతో నష్టం సంభవించినదనీ, ఇలాంటి చర్యలు ఎవరికీ సంతృప్తిని కలిగించలేవని ఆయన అన్నారు.

సంఘ వ్యతిరేక శక్తులు స్వప్రయోజన ప్రభుత్వాన్ని కొన్ని రాజకీయ పక్షాలవారు విద్యార్థులను ఉపయోగించుకొంటున్నారని ఆయన ఆరోపించారు.

—:o:—

హిందీ ఉద్యమం :

ఎర్నాకుళంలోకూడ విద్యార్థులఆందోళన

ఎర్నాకుళం, ఫిబ్రవరి 11 : ఈ పట్టణంలోని నాలుగు కళాశాలల విద్యార్థుల సంయుక్త కార్యవర్గం రేపటిరోజున విద్యార్థులు కళాశాలలకు హాజరు కావద్దని విజ్ఞప్తి చేసింది.

బలవంతంగా హిందీని రుద్దటం మద్రాసు విద్యార్థులకు ఎంత ఆందోళన కలిగించిందో కేరళ విద్యార్థులకు అంతే ఆందోళన కలిగించిందని ఈ కార్యవర్గ నిర్వాహకుడు శ్రీ జార్జి వర్గీస్ అన్నారు.

మద్రాసు విద్యార్థులకు సానుభూతి సూచకంగా యిక్కడి విద్యార్థులు ప్రదర్శనలు జరుపనిశ్చయించారు.

—:o:—

'ఆక్రాయి ఆదాయం అవసరం'

— అజిత్ సింగ్

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : ఆక్రాయి సుంకం వసూలు నగర కార్పొరేషన్‌లకు ముఖ్యమైన ఆదాయమని కమీషనర్ శ్రీ అజిత్ సింగ్, నగర బడ్జెట్ చర్చలకు సమాధానం చెప్తూ అన్నారు.

ఈ ఆక్రాయి వసూలు యితర పెద్ద పారిశ్రామిక నగరాలలోకూడావుంది. ప్రస్తుతం 5 లక్షల్లకితం 26 లక్షలు మాత్రమే వుండే యీ ఆదాయం 50 లక్షలకు సాలీనా వస్తున్నది. ఇది యింకా పెరగవచ్చును. ఇది మానేస్తే యితరత్రా పన్నులు పెంచాలి లేదా ప్రభుత్వం [illegible] అధికం [illegible] అని చెప్పారు [illegible].

హిందీ వ్యతిరేక ఆందోళన. బుధవారం నాడు విద్యార్థులు జట్లు జట్లుగా సౌత్ బోడలో పి. యం. జి. ఆఫీసును పికెట్ చేశారు. త్యాగరాజ కళాశాలకు చెందిన శ్రీ నవీన్ నాయకత్వమున పికెటింగ్ చేయడానికి వెడుతున్న కూడవట్టు ఇది.

మద్రాసు రాష్ట్రంలో అల్లర్లవల్ల అపారమైన నష్టం

పరిస్థితి మరింతమైతే కర్ఫ్యూ విధించాలని కూడా ఆలోచన : కమీషనర్ వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 12 :

పరిస్థితి విషమించినట్లయితే మద్రాసు నగరంలో కర్ఫ్యూను విధించే సమస్యను గురించి పరిశీలించగలమని పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. సింగారవేలు తెలియజేశారు.

శ్రీ సింగారవేలు ఒక పత్రికా ప్రకటన చేస్తూ, కళాశాలలను, పాఠశాలలను మూసివేయడంవల్ల ఉద్యమం గూండాల చేతుల లోనికి వెడుతున్నదని స్పష్టమవుతున్నదని అన్నారు.

పౌరుల రక్షణకు, నగర భద్రతకు హాని కలిగించేవిధంగాను, యితరులపై హింసాచర్యలకు ప్రోత్సహించే విధంగాను పత్రికా శీర్షికలను పెట్టిన ఒక తమిళ దినపత్రికకు తీవ్రవాచ్యతిక చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

అల్లరిమూకలను అదుపులో పెట్టడానికి బలప్రయోగం చేయవలసిందిగా పోలీసులకు ఖచ్చితమైన ఆదేశాలను యిచ్చామని, బాష్పవాయువు ప్రయోగంతోను, లాఠీఛార్జీతోను పరిస్థితి మెరుగుపడనివ్వకలో కాల్పులు జరపడానికి కూడా పోలీసులు వెనుకాడబోరని ఆయన స్పష్టంగా తెలియజేశారు.

గత రెండురోజులుగా నూరు లారీలలో సాయుధులైన పోలీసులు రాత్రింబవళ్ళు నగరమంతటా పహరా తిరుగుతున్నారని, పెద్ద ఎత్తున చేసిన ప్రాథమికమైన భద్రతా ఏర్పాట్లకు ఇది అదనపువర్చ అని ఆయన చెప్పారు.

అల్లర్లు తీవ్రరూపం ధరించినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ఈ ముందు చర్యలు అవసరమైనవని, నేడు 12 గంటలలోగా పరిస్థితిని అదుపులోనికి తీసుకొని రావడంలో ఈ చర్యలు విఫలమైనపక్షంలో కర్ఫ్యూను విధించేసమస్యను గురించి పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు.

సాధారణంగా కర్ఫ్యూను విధించేముందు పోలీసులు తగిన వ్యవధిలో హెచ్చరిక చేస్తారని, కాని ప్రస్తుత పరిస్థితిలో అలాంటిది సాధ్యం కాదని ఆయన చెప్పారు.

తన ఈ ప్రకటనను తొలి హెచ్చరికగా తీసుకొనవలసిందని, తుది ప్రకటన, తుది నిర్ణయాలు రేడియోలో ప్రసారం చేయబడతాయని, కర్ఫ్యూను ఒకవేళ విధించినట్లయితే, రాత్రి ఎనిమిది గంటలనుంచి ఉదయం ఆరుగంటలవరకు అమలులో వుంటుందని : శ్రీ సింగారవేలు తెలిపారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను ఇండ్ల దగ్గరే వుంచుకొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రాణాలు దక్కించుకొన్న పోలీసు అధికారి

కోయంబత్తూరు, ఫిబ్రవరి 12 : కుమారపాలయం అల్లర్లను అణచివేయడానికి వెళ్ళిన మెట్టూరు డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌ను, కోపోద్రిక్తులైన ప్రజలు పోలీస్‌స్టేషన్‌నుంచి బయటకు ఈడ్చి యూనిఫారాన్ని చించివేసి చావమోదారని గతరాత్రి కోయంబత్తూరుకు చేరిన వార్తలవల్ల తెలియవచ్చింది. కుమారపాలయంలో మొన్న పెద్ద ఎత్తున కాల్పులు జరిగిన విషయం పాఠకులకు విదితమే.

ప్రజలు ముందుగా కుమారపాలయానికి బయట ప్రపంచంతోగల అన్నివిధాలైన వార్తా సౌకర్యాలకు (వైర్‌లెస్‌మినహా) అంతరాయం కలిగించారు. ఆ తర్వాత డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ మెడకు తాడును బిగించి బయటకు లాగి, ఆయనను సమీపంలోనివున్న కావేరీనదిలో ముంచివేయడానికి ప్రయత్నించారని తెలియవచ్చింది.

దాదాపు అయిదువేలమంది జనం పోలీసు స్టేషన్‌పై దాడి జరిపారు. వారిని అదుపులో పెట్టడానికి తగిన సిబ్బంది లేకపోవడంతో పోలీసు అధికారి స్టేషన్‌లోనికి వెళ్ళి తలుపులు బిగించుకొని కూర్చున్నాడట.

దానితో జనం పోలీసుస్టేషన్‌పైకప్పు పెంకులను పూడదీసి లోనికి వెళ్ళి ఆ అధికారిని పట్టుకొన్నారు. ఆయన మెడకు తాడు వేసికట్టి బయటకు లాగుకొని వచ్చారు. అతడిని నదిలో ముంచి చంపివేసినట్లయితే తీవ్ర పరిణామాలు సంభవించగలవని స్థానికులలో కొందరు హెచ్చరించడంతో జనం పోలీసు అధికారిని రామోదారి ప్రాణాలతో వదిలి పెట్టారు.

శంకరి రెవిన్యూ డివిజనల్ అధికారి, మరి కొంతమంది పోలీసులు కూడా గాయపడ్డారు. సైన్యం ఆ ప్రాంతానికి వెళ్ళడంతో నిన్న మామూలు పరిస్థితి నెలకొన్నదని తెలుస్తున్నది.

టూటికోరన్‌లో విద్యార్థుల దాడి

టూటికోరన్, ఫిబ్రవరి 12 : టూటికోరన్‌లోని చిదంబరంనగరం తపాలా కార్యాలయంపై 50 మంది కళాశాల విద్యార్థులు నిన్న గడ్డపలుగులతో దాడిచేశారు.

వారిని చూసి తపాలా సిబ్బంది తలుపులను వేసుకొన్నారు. అయితే విద్యార్థులు గడ్డపలుగులతో తలుపులను బద్దలుకొట్టి భవనాలకు పబ్లిక్‌కాల్ ఆఫీసు బూత్‌కు నష్టాన్ని కలిగించారు.

ఈ సందర్భంలో పోలీసులు 12 మందిని నిర్బంధంలోనికి తీసుకొన్నారు.

చిదంబరం కళాశాలను నిరవధికంగా మూసివేశారు. మరొక తపాలా కార్యాలయంపై కూడా విద్యార్థులు నిన్న రాళ్ళను రువ్వారు. పోలీసులు బెత్తాలను ప్రయోగించి వారిని చెల్లాచెదరు చేశారు. పరిస్థితిని అదుపులో పెట్టడానికి తమకు సైనిక సహాయం కావాలని అధికారులు ప్రభుత్వాన్ని కోరారు.

తంజావూరుకు ఏడుమైళ్ళ దూరంలో వున్న పూండీ తపాలా కార్యాలయానికి హిందీ వ్యతిరేక ప్రదర్శకులు కొంత నష్టాన్ని కలుగజేసినట్లు వార్తలు అందాయి. ప్రదర్శకులు స్థానికులను చేజిక్కించుకొని వాటిని తగలబెట్టారు.

నాగపట్నం మార్గంలోని కుడికాడు రైల్వే స్టేషన్‌లో పెద్దపైగల ఆస్బెస్టాస్ రేకు షెడ్డును ప్రదర్శకులు పీకివేశారు. స్టేషన్‌లోని అన్ని సైళ్ళను పరుతరామప్రీతి కావించారు.

తంజావూరు, మద్రాసు మార్గంలోని పెడవార్ స్టేషన్‌లో ఒక స్టేషనరీ వాగన్‌కు, రైల్వే లెవెల్ క్రాసింగ్‌కు ప్రదర్శకులు నిప్పంటించారు. టెలిఫోన్, సిగ్నల్ పరికరాలను, వాగన్లను విధ్వంసం చేశారు. వాగన్లలోని ధాన్యం బస్తాలను పూడదీసి పారబోశారు.

దక్షిణరైల్వేలోని అయ్యంపేట్టై, పత్తుపతి స్టేషన్‌లో కూడా రైల్వే ఆస్తికి నష్టం వాటిల్లింది.

తిరుచిరాపల్లిలో 15 మంది అరెస్టు

తిరుచిరాపల్లి, ఫిబ్రవరి 12 : ఇక్కడి రైలుమార్గాన్ని విధ్వంసం చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణపై పోలీసులు నిన్న 15 మందిని అరెస్టు చేశారు.

నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు తిరుచ్చి రైల్వేస్టేషన్ కాలిరూమ్‌ను, లెవెల్ క్రాసింగ్ గేట్లను ప్రదర్శకులు దహనం చేశారు. ఫిష్‌ప్లేట్లను, బోల్టులను కూడా తొలగించారు. రైలుమార్గాన్ని విధ్వంసం చేయడానికి రెండవసారి ప్రయత్నం జరిగినప్పుడు పోలీసులు వచ్చి 15 మందిని అరెస్టు చేశారు.

పశ్చిమ నింతామణిలో విద్యుద్దీపాల బల్బులను ప్రదర్శకులు పగలగొట్టారు. మన చన్నలూర్‌లో ఒక గుంపు పోలీసులపై దాడి జరిపిన ఫలితంగా ఒక పోలీసు అధికారి, నలుగురు కానిస్టేబుల్స్ గాయపడారు.

రైల్వే ఆస్తికి విశేష నష్టం

కోయంబత్తూరునుంచి మెట్టుపాళయం వస్తున్న గూడ్సురైలుకు చెందిన ప్రయాణీకుల బోగీని కోయంబత్తూరుకు 18 మైళ్ళ దూరంలో సిరిమేడ్ వద్ద ప్రదర్శకులు విధ్వంసం చేశారు.

పెంకాసీ, కడయనల్లూరుల మధ్యగల రైలుమార్గాన్ని జనం పీకివేశారని, దీనితో తిరువేంద్రం—మద్రాసు ఎక్స్‌ప్రెస్‌రైలును షెన్‌కోటయ్‌కు మరలించారని తెలిసింది.

తంజావూరు, పుదుచ్చేరి, సోమూనూర్‌లలో రైల్వేల ఆస్తికి అపారనష్టం జరిగింది. కోయంబత్తూరుకు 80 మైళ్ళదూరంలో వున్న సోమూనూర్ రైలుస్టేషన్‌లో ప్రదర్శకులు రైల్వే కాబిన్‌ను లూటీచేసి తగలబెట్టారు.

హిందీలోవున్న బోర్డులను చెరిపివేసే ఉద్దేశంతో జనం పెక్కుచోట్ల రైళ్ళను ఆపివేసినట్లు వార్తలు వచ్చాయి.

ఉదక మండలంలో

ఉదకమండలం, ఫిబ్రవరి 10: స్థానిక కళాశాలకు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన సుమారు 5 వేల మంది విద్యార్థులు నేడు హిందీ వ్యతిరేక నినాదాలుకల అట్టలు, నల్ల జండాలు ధరించి, పట్టణంలోని వీధులగుండా పూరేగింపుగావెళ్ళారు.

డాంగే - శాస్త్రి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: భారత కమ్యూనిస్టు పార్టీ మితవాద వర్గ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే నేడు ప్రధాని శాస్త్రిని కలుసుకొన్నారు.

వారి సమావేశం అర గంట కొనసాగింది.

మద్రాస్‌లో ఉద్రిక్త స్థితి

రాష్ట్ర మంత్రివర్గంతో శ్రీ టి. టి. కె చర్చలు

మద్రాస్, ఫిబ్రవరి 12 : మద్రాస్ రాష్ట్రంలో జరుగుతున్న దుర్ఘటనల గురించి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న ఇక్కడ మద్రాస్ ముఖ్యమంత్రితోను, ఇతర మంత్రులతోను రెండుగంటల పాటు చర్చలు జరిపారు.

శ్రీ కృష్ణమాచారి నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన వెంటనే రాష్ట్ర మంత్రివర్గంతో సంప్రతింపులు జరపడంకోసం సరాసరి సచివాలయానికి వెళారు.

ఉన్నత పోలీస్ ఉద్యోగులు, కేంద్ర పరిశోధకశాఖ ఉద్యోగులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో పరిస్థితిని పరిశీలించడానికై తాను మద్రాస్ వచ్చినట్టు శ్రీ కృష్ణమాచారి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

మద్రాస్ మంత్రులతో తాను జరిపిన చర్చలు గురించి వెల్లడించడానికి శ్రీ టి.టి.కె. నిరాకరించారు.

కేంద్ర ఆర్థికమంత్రితో తాము సాధారణ చర్చలు జరిపినట్టు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తెలియజేశారు. చర్చలు నేడు కూడా కొనసాగగలవని తెలుస్తున్నది.

ప్రస్తుతం కేరళలో పర్యటిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో తాను టెలిఫోన్‌లో మాట్లాడినట్టు శ్రీ భక్తవత్సలం తెలియజేశారు.

రామనాథపురంలో ప్రదర్శనలు

మదురై, ఫిబ్రవరి 10: రామనాథపురంలో ఈ ఉదయం సుమారు 200 మంది విద్యార్థులు ప్రస్తుతం అమలులో ఉన్న 144 : సెక్షను ను ధిక్కరించి, పూరేగింపు జరిపారు.

భారత వ్యవసాయ ఉద్యోగుల వ్యవస్థ

కొత్తగా ఏర్పాటుకు ప్రతిపాదన

హైదరాబాద్, ఫిబ్రవరి 11:

దేశంలో వ్యవసాయానికి గౌరవం, ప్రోత్సాహం కలిగించే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం ఆలిండియా అగ్రికల్చరల్ సర్వీసును ప్రారంభించాలన్న ప్రతిపాదన పరిశీలనలో వున్నదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ పి. పుల్లారెడ్డి నిన్న వ్యవసాయంత్రం వ్యవసాయ కళాశాల వార్షికోత్సవ దినం సందర్భంలో మాట్లాడుతూ వెల్లడించారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. నిత్యనారాయణరాజు బహుమతి ప్రదానం చేశారు.

ఈ విషయమై అన్ని రాష్ట్రాలు అభిప్రాయాలను తెలుసుకోడానికి ఈ ప్రతిపాదనను అన్ని రాష్ట్రాలకు పంపారు శ్రీ పుల్లారెడ్డి చెప్పారు.

ఈ ప్రతిపాదనను వ్యవసాయ పట్టభద్రులు గమనించి, అలాంటి ఆలిండియా సర్వీసును ప్రారంభించేటప్పుడు పోటీ పరీక్షలకు కూర్చొనడానికి తయారు కావాలని ఆయన చెప్పారు.

అన్ని పరీక్షలలోకి ముఖ్యమైనట్టిది, మానవ జీవితానికి అయిన ఈ వ్యవసాయం వృత్తిగా కేంద్రంలో చాలా మంది పుట్టినప్పటికీ, దీనిని ఇంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగిందని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యం సంతరించి వ్యవసాయ ప్రాముఖ్యం గుర్తించబడి, వ్యవసాయానికి క్రొత్త స్థాయి ఇవ్వబడిందని శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల ద్వారా వ్యవసాయ విద్య యొక్క పరాన్ని రైతులకు అందించినట్లయితే వ్యవసాయోత్పత్తిలో పెరుగుదలను సాధించడం జరుగుతుందని ఆయన అన్నారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థులు క్రమశిక్షణ కలిగి వున్నందుకు, భాషా వివాదంపైన దక్షిణాదిన ప్రారంభించిన సమ్మెలో చేరనందుకు ఆయన వారిని అభినందించారు.

వ్యవసాయ విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలలు, హైదరాబాద్‌లోని తదితర కళాశాలలు క్రమశిక్షణ కలిగి వుండడం సంతోషకరమయిన ప్రధాన విషయం అని న్యాయమూర్తి తన అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తిని పెంచడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థానం ముఖ్యమైనదనీ అని ఆయన అన్నారు.

అంతకు ముందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్. ఎ. రజ్వీ కళాశాల విషయాలు గురించి క్లుప్తంగా మాట్లాడారు.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి
డెర్మల్ ఆయింట్‌మెంటు
రాస్తే మంచి గుణం ఇస్తుంది.
తామరకు దురదలకుకూడ అమోఘమైనది.
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

దీనితో వ్రాయడానికి మీరెంతో ఆనందపడతారు.
జేబులో పెట్టుకోడానికి అభిమానిస్తారు!
★ సాంప్రదాయికాది గమ్యమైన సౌందర్యము ఆకారము.
★ క్రొత్త స్లోపింగ్‌తో గట్టిపరచిన ఉక్కుపాళీ బంగారు కులామా చేయబడినది—పాళీ డిజైనులో అభ్యుదయము—ముతకరకం కాగితంమీదకూడా బాగా వ్రాస్తుంది.
★ మెరిసిపోయే కెమిగోల్డ్ స్లిప్ ఆన్ క్యాప్ ప్రత్యేకమైన 'పుష్‌పిల్' రింగు సౌకర్యంతో-
★ ముద్దులొలుకే అనేక రంగులు.
అన్నిటికూడా అందుబాటుగా రూ 18 లకే

TRADE P MARK

జాగ్రత్త పెట్టుకోండి—ఏ పెన్ ఎవరికే పైలట్ పేరుతో బాగా వ్రాస్తుంది.

దిపైలట్ పెన్ కంపెనీ(ఇండియా)ప్రైవేట్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: కాథలిక్ సెంటర్ ఆర్మీనియన్ స్ట్రీటు, మద్రాసు-1

సరికొత్తది!
ముగ్ధపరచే ముద్దుల
పైలట్
మోడల్ జి. యస్ 300

ప్రభుత్వానికి ఫిర్యాదులు పిటిషన్‌లు చేసే పద్ధతి

వ్యక్తుల పేరగాని నేరుగా కాని చేయరాదని ప్రకటన

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : ప్రజలకు ప్రభుత్వంతో చెప్పుకోగల ఫిర్యాదులు వుంటే నేరుగాగాక మొదట స్థానిక పాలకులకు, తదుపరి రెవిన్యూబోర్డులకు, ఆ రెండుచోట కావిపక్షంలో అట్టి వ్రాతమూలకపత్రాన్ని పంపి, అటువంటి అవకాశంలేని సందర్భాల్లోనే, ప్రభుత్వానికి తమ ఫిర్యాదును సంపవలెనని ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వం విశదం చేసింది.

నిధుసంధు మొకదానిని ప్రభుత్వం యిదివరకు ఏర్పాటు చేసివున్నప్పటికీ, యితరత్రా అన్ని స్థాయిలలోను ప్రజల ఫిర్యాదులను అందుకుని, సాధ్యమైనంతవరకు అందుకు వ్రాతమూలక సమాధానాలు యివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.

పిటిషనుదారును తొలుత స్థానిక పాలక శాఖ వ్రాతపూర్వకంగా సమాధానించిన తర్వాత యింకా అవసరమనుకుంటే పై అధికారులకు వ్రాయవచ్చును.

ప్రభుత్వానికి వ్రాసే నివేదికలు, పత్రాలు నేరుగా "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం" అని [illegible] వ్యక్తుల పేరిట వ్రాయకూడదు. లేదా ఫలానా కార్యదర్శి, ప్రభుత్వశాఖ వ్రాయాలి.

స్థానిక పాలనశాఖలకు, తదుపరి పై అధికార శాఖలకు (వ్రాసిన వెనుకగాని, ప్రభుత్వం యిట్టి ఫిర్యాదులను అందుకుని సమాధానం చేసుకోదని యీ ప్రకటన పేర్కొన్నది.

పోతే ప్రజలకు తమ పిటీషన్లు, ఫిర్యాదులు నివేదించుకునేందుకు వీలుగా ఆయా స్థాయిలలో యీ దిగువ సౌకర్యాలుంటాయని తెలుస్తోంది.

సచివాలయానికి ఒక "కేంద్ర సమాచార సదుపాయ కార్యాలయం" వుంటుంది. పైగా సచివాలయంలోని యితర శాఖలకు ప్రతి శాఖకు ఒక్క అసిస్టెంట్ సెక్రటరీ ప్రజా సంబంధ కార్యకలాపాలకుగాను వుండాలి.

అలాగే శాఖాధికారులుండే కార్యాలయాలలో అప్పర్ డివిజనల్ క్లార్క్ స్థాయిలో ఒకర్ని ప్రజలకు హాజరయ్యేటందుకు నియమించి వుంటుంది. ఇక కలెక్టర్ ఆఫీసులో ఒక రిసెప్షనిస్టు, (యు. డి. సి.) స్థాయిలో వుండాలి.

పిటిషన్ ప్రజలు గుర్తించి మెలగవలసి వుంటుందిగా ఆ ప్రకటన పేర్కొన్నది.

"ఆందోళన" ఉద్యమం

ఉద్యమ విరమణకు మద్రాసు గవర్నరు విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 11 : మద్రాసు గవర్నరు శ్రీ జయచామరాజ వడియార్ మద్రాసు ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తూ, ఇలా అన్నారు : మద్రాసులో హిందీకి వ్యతిరేకంగా జరుగుతున్న విషయాలను "నేను తీరిగి పదేపదే ప్రశాంతంగానిస్పుటి నుండి చాలా విచారంతో చూస్తున్నాను. మరీ ఇటీవల జరుగుతున్న సంఘటనలు ఆందోళన, దుఃఖము కలిగిస్తున్నాయి."

"దేశ భద్రతకు, ప్రజల భద్రతకు ప్రశాంత పరిస్థితి, జీవన భద్రత ఎప్పటికీ ఎంత అత్యవసరమో, ఇప్పుడు కూడా అంత అత్యవసరం."

"వెంటనే శాంతి, మైత్రి తిరిగి నెలకొల్పడంలో సహాయ పడవలసిందిగా, సంప్రదాయ సిద్ధంగా శాంతిని ప్రేమిస్తున్న భక్తి తత్పరత ప్రతి సమస్యను గంభీరంగా, ఎదుర్కొని, మహా విజ్ఞతతో తీర్పు నిచ్చే శక్తి గల ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నా ఈ విజ్ఞప్తి పృథాపోదని ఆశిస్తున్నాను. ఇలా చేసినట్లయితే ప్రజల మనస్సులను కలత పెట్టున్న ఈ సమస్యను ఎక్కువ బాగ్రత్తతో ఆలోచించడానికి వీలుంటుంది."

రైళ్ళ ఆలస్యానికి నిరసన ప్రదర్శన

సింహళంలో సంఘటన కాల్పులలో ఇద్దరి మృతి

కొలంబో, ఫిబ్రవరి 12 : పతిరోజూ రైళ్ళు ఆలస్యంగా వస్తున్నందుచేత నిరసనగా "కెలానియా" రైల్వేస్టేషను ప్రాంతంలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం కల్గిస్తున్న ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరుపగా యిద్దరు మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు.

రెండువేలమందికి పైబడివున్న ప్రదర్శకులు, బెంచీలు, దుంగలు, రాళ్ళు రైలు పట్టాలపై పడవేసి అక్కడే తిష్టవేసికూర్చుని రైళ్ళ రాకపోకలకు ఆటంకం కలుగజేశారు.

స్టేషనునుండి ఎక్స్‌ప్రెస్‌రైలు కదలకుండా చేస్తున్నవారిని చెదరగొట్టడానికి పోలీసులు ముందు బాష్పవాయువును, లాఠీలను ఉపయోగించారు. దాంతో ప్రదర్శకులు రాళ్ళురువ్వటం మొదలుపెట్టారు. వెంటనే పోలీసులు కాల్పులు జరుపగా యిద్దరు మరణించటం, నలుగురు గాయపడటం జరిగింది.

అలోంగ్ (నేపా), ఫిబ్రవరి 10 : ఈశాన్య సరిహద్దు ప్రాంతవాసులను తరతరలుగా వస్తోన్న ఒంటెత్తు తనం వదిలి ఇతర రాష్ట్రాల వారితో కలిసి మెలిసి తిరిగే అలవాటు చేసుకోమని రక్షణ మంత్రి శ్రీ చవాన్ హితవు చెప్పారు.

దేశ రక్షణ శక్తికి ఇది అవసరమని రెండు తెగల వారి సదేశించి ప్రసంగించిన పండగ సందర్భంలో అన్నారు.

టూటికోరన్‌లో ఉద్రిక్త స్థితి

టూటికోరన్, ఫిబ్రవరి 12 : టూటికోరన్‌లో ఉద్రిక్త స్థితి నెలకొనివుంది. ఇక్కడి తపాలా కార్యాలయంపై ఆదివారం రాత్రి కొందరు దుండగులు దాడిచేసి కిటికీ అద్దాలను పగలగొట్టారు. ఈ సంఘటనకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకొన్నారు.

ఆంధ్రపత్రిక

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad, Phone: Vijayawada: 277 & 2660. Madras: 29766, 29767 & 21747. Hyderabad: 42703.